Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 259 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 23 ఆదివారం 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## రంగంలోకి 30 వేల మంది!

రూ.42 వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే మరో 11 పనులకు కూడా టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వటంతో త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. మార్చి 15 నుంచి అమ రావతిలో పనులు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నుంచి జోరందుకోనున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి 30 వేల మంది కార్మికులతో అమరావతిలో పనులు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు.

రాజధాని అమరావతి పనుల్లో ఇక వేగం పెరగనుంది. మార్చి 15వ తేదీ నుంచి అమరావతి పనులు మొదలుకానున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో టెండర్ల ఖరారులో ఆలస్యమైంది. అయితే టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో మిగతా పనులకు టెండర్లు పిలవనున్నారు. అనంతరం మార్చి 15 నుంచి పనులు ప్రారంభించనున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో 30 వేల మందితో అమరావతి పనులు జరుగుతాయని అధికారులు చెప్తున్నారు. అమరావతి నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మార్చి 15వ తేదీ నుంచి అమరావతి పనులు ప్రారంభం కానున్నాయి. అమరావతిలో వివిధ రకాల పనులు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా పనుల్లో జాప్యమైంది. ఎన్నికల సంఘం ఆదేశాలతో టెండర్ల ఖరారులో ఆలస్యం జరిగింది. తాజాగా టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ట్లు తెలిసింది. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా టెండర్లను ఖరారు చేయొద్దని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు 62 పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. రూ.42 వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే మరో 11 పనులకు కూడా టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వటంతో త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. మార్చి 15 నుంచి అమ రావతిలో పనులు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నుంచి జోరందుకోనున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి 30 వేల మంది కార్మికులతో అమరావతిలో పనులు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా ఇప్పటికే పూర్తి అయిన నేపథ్యంలో నిర్మాణ పనులు వేగంగా జరుగు తాయని అధికారులు చెప్తున్నారు.

మరోవైపు తెలుగుదేశం పార్టీ 2014-19 మధ్య న అధికారంలో ఉన్న సమయంలో రాజధాని అమరా వతిలో ఎన్ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం తలపె ట్టిన సంగతి తెలిసిందే. అప్పట్లోనే దీనికి శంకుస్థాపన జరిగింది. అయితే 2019 ఎన్నికల్లో గెలిచి వైసీపీ అధికారంలోకి రావటంతో ఎన్ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం అటకెక్కింది. ప్రస్తుతం కూటమి సర్కారు అధికారంలోకి రావటంతో ఎన్ఆర్‌టీ ఐకాన్ భవనం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం నిర్మాణ కమిటీని నియ మించింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సీఈవో మెంబర్ కన్వీనర్ గా, టర్నర్ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ నుంచి ఒక సాంకేతిక సభ్యుడు, ఐదుగురు సభ్యులు ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే



కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

పకడ్బందీగా కులగణన సర్వే చేసిన

రాష్ట్రం మరొకటి ఉండదు:

కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి

విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి

కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

2వ

## నిజామాబాద్ పసుపు యార్డు సందర్శన రైతులు దారుణంగా మోసపోతున్నారు: కవిత



నిజామాబాద్: నిజామాబాద్ పసుపు యార్డు ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. నిజామాబాద్ పసుపు యార్డులో.. రైతులు దారుణంగా మోసపోతున్నారని, వారం రోజులుగా ధరలు పడిపోయాయన్నారు. కేంద్రం 15 వేలు మద్దతు ధర ఇస్తామని గొప్పలు చెప్పి రైతులను మోసం చేశారని, పసుపు బోర్డు కు చట్ట బద్ధత లేదన్నారు ఎమ్మెల్సీ కవిత. పార్లమెంట్ లో బిల్లు పెట్టి .. బిల్లు పాస్ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని, పసుపు మార్కెట్ లో రైతులను బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి అని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లే ఈ పరిస్థితి అని, పసుపు కు 12 వేలు ఇస్తామని గతంలో సీఎం రేవంత్ చెప్పారన్నారు. పసుపు రైతులకు బోనస్ ఇవ్వాలని, కేంద్రం పై పసుపు 15 వేలు ధర ఇవ్వాలని పోరాటం ఉంటుందన్నారు. పసుపు బోర్డుకు చట్ట బద్ధత కల్పించాలని బీఆర్ఎస్ తరవున పోరాటం చేస్తామన్నారు ఎమ్మెల్సీ కవిత.

## మరో కొత్త హైవే.. ఈ జిల్లాలకు మహర్దశ



ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రధాన రహదారులపై ఫోకస్ పెట్టింది.. ఒక్కో ప్రాజెక్టుకు లైన్ క్లియర్ చేసుకుంటూ పనులు వేగవంతం చేస్తోంది. కేంద్రం సహకారంతో రోడ్ల పనులు ఊపందుకుంటున్నాయి. తాజాగా మరో నేషనల్ హైవే, ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగవంతం చేశారు. కొన్ని రోడ్లను నేషనల్ హైవే అథారిటీకి అప్పగించారు.. మరికొన్నిటిని మాత్రం ఏపీ రోడ్లు, భవనాల శాఖకు అప్పగించారు.. ఆ వివరాల ఇలా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో రోడ్లపై ఫోకస్ పెట్టింది. గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టింది. కొత్త హైవేలతో పాటూ పాత హైవేలను కూడా విస్తరించే పనిలో ఉన్నారు. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో రోడ్ల విస్తరణకు రంగం సిద్ధం చేశారు అధికారులు. పాడేరు నుంచి విశాఖపట్నం, అరకులోయ, చింతపల్లి మార్గాల వైపు రోడ్లను విస్తరించనున్నారు. చింతపల్లి వైపు మార్గం విస్తరణ పనులు నేషనల్ హైవే అథారిటీకి అప్పగించగా.. అరకులోయ, విశాఖపట్నం వైపు మార్గాలను రోడ్ల, భవనాల శాఖకు అప్పగించారు.

2016లోనే పాడేరులో ప్రధాన రహదారుల విస్తరణ రోడ్ల, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని ప్రతిపాదించారు.. ఆ తర్వాతి ఏడాది రూ.47 కోట్లు విడుదల చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో పనులు ఆగిపోయాయి.. 2023లో జగన్ సర్కార్ రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు చేసినా అడుగులు ముందుకుపడలేదు. తాజాగా జిల్లా కలెక్టర్ ప్రధాన రహదారి విస్తరణకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. కానీ జాతీయ రహదారి 516ఈ రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు పనులు జరుగుతుండడంతో పాడేరు నుంచి చింతపల్లి వైపు ఉన్న మెయిన్‌రోడ్డు విస్తరణ పనులను నేషనల్ హైవే అథారిటికే అప్పగించారు.

ఈ రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలాల ఎంపిక, ఆక్రమణల గుర్తించి, నష్టపోతున్న వారికి పరిహారాన్ని వారి బ్యాంకు అకౌంట్లలో జమ చేశారు. మరో నెల రోజుల్లో పాడేరు అంబేద్కర్ సెంటర్ నుంచి చింతపల్లి వైపు ప్రధాన రహదారి విస్తరణ పనులు ప్రారంభించనున్నారు. ఇటు పాడేరు నుంచి అరకులోయ వైపు, విశాఖపట్నం వైపు ఉన్న రోడ్డు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రతిపాదనలను ఆమోదించి.. రూ.50 కోట్లు మంజూరు చేసేందుకు కూడా అనుమతి వచ్చింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆ నిధులు విడుదలయ్యే అవకాశం ఉందంటున్నారు.

పాడేరు ప్రధాన రోడ్ల విస్తరణలో భాగంగా అరకులోయ వెళ్లే మార్గం, విశాఖపట్నం వెళ్లే రోడ్డు, చింతపల్లి వెళ్లే రోడ్లు ఉండగా.. పాడేరు నుంచి ఆయా మార్గాల్లోని మెయిన్ రోడ్డును రెండు కిలోమీటర్ల దూరం వరకు విస్తరించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ రోడ్లను విస్తరిస్తే పాడేరు మెయిన్‌రోడ్డు విస్తరణతోనే ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చంటున్నారు అధికారులు. మొత్తం మీద రోడ్ల విస్తరణ పనుల్ని మరింత వేగవంతం చేయనున్నారు. ఓవైపు జాతీయ రహదారి విస్తరణ పనులు.. మరోవైపు ప్రధాన రహదారుల్ని విస్తరించడంపై అధికారులు ఫోకస్ పెట్టారు. ఈ రోడ్లను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ రోడ్లు పూర్తయితే పాడేరు ప్రాంతానికి వచ్చే సందర్శకులకు కూడా సౌకర్యంగా ఉంటుందంటున్నారు.

## శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

సొరంగ పనులు

చేపడుతుండగా కూలిన పైకప్పు

ఏడుగురు కార్మికులకు

తీవ్ర గాయాలు

ఆస్పత్రికి తరలించి చికిత్స

రేవంత్ దిగ్భ్రాంతి...

హుటాహుటిని ఉత్తమ్ చేరిక




2వ



2వ

కుంభమేళాలో నడ్డా పవిత్ర స్నానం



2వ

నల్గొండలో బర్డ్‌ఫ్లూ..

7 వేల కోళ్లు పాతిపెట్టిన వైనం..



2వ

శ్రీవారి మెట్టు మార్గంలో దర్శన టోకెన్లు ఉచితం..

## నల్గొండలో బర్డ్‌ఫ్లూ.. 7 వేల కోళ్లు పాతిపెట్టిన వైనం..

**నల్లగొండ:** నల్గొండ జిల్లా కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో భారీ సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో బర్డ్ ఫ్లూ భయాందోళనకు గురిచేసింది. గ్రామంలోని రైతులు తాము నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వ సహాయం కోరుతున్నారు. చెరుకుపల్లి గ్రామంలోని పౌల్ట్రీ ఫారంలో గత కొన్ని రోజులుగా కోళ్లు అనారోగ్యానికి గురవుతుండగా, ఈ సమస్య మరింత తీవ్రమై సుమారు 7,000 కోళ్లు ఆకస్మికంగా మరణించాయి. ఈ ఘటనతో గ్రామస్తుల మధ్య భయాందోళనలు వ్యక్తమయ్యాయి. బర్డ్ ఫ్లూ సోకినట్టుగా అనుమానం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, రైతులు తక్షణమే స్పందించి, చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడ్చిపెట్టారు. కోళ్లు అనారోగ్యానికి గురవుతున్న విషయాన్ని గమనించిన వెంటనే రైతులు హైదరాబాద్ నుంచి నిపుణులైన వెటర్నరీ డాక్టర్లను రప్పించారు. అయితే, పలు మార్లు వైద్యం అందించినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించలేదు. రైతులు తమ కోళ్లను రక్షించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ, అనారోగ్యం మరింత తీవ్రమై కోళ్ల మరణాన్ని తలపెట్టింది.

## కుంభమేళాలో నడ్డా పవిత్ర స్నానం

**ప్రయాగరాజ్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ముగింపు దశకు చేరుకుంది. మరో ఐదు రోజుల్లో మహాకుంభమేళా ముగియనుంది. ఈ క్రమంలో గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళాకు సామాన్య భక్తులతోపాటు ప్రముఖులు కూడా తరలివస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు ఇప్పటికే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా మహాకుంభమేళాను సందర్శించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

**హైదరాబాద్:** ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం
### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

నిజామాబాద్:రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

నాగర్‌కర్నూలు:ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని

స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్టలలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పుదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది.

## నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది



హైదరాబాద్: బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు. కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాథ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో

82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు.

బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, విహెచ్, మంత్రులు భట్టి, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

## రంగంలోకి 30 వేల మంది!



రూ.42 వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే మరో 11 పనులకు కూడా టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వటంతో త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. మార్చి 15 నుంచి అమ రావతిలో పనులు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నుంచి జోరందుకోనున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి 30 వేల మంది కార్మికులతో అమరావతిలో పనులు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు.

రాజధాని అమరావతి పనుల్లో ఇక వేగం పెరగనుంది. మార్చి 15వ తేదీ నుంచి అమరావతి పనులు మొదలుకానున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో టెండర్ల ఖరారులో ఆలస్యమైంది. అయితే టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో మిగతా పనులకు టెండర్లు పిలవనున్నారు. అనంతరం మార్చి 15 నుంచి పనులు ప్రారంభించనున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో 30 వేల మందితో అమరావతి పనులు జరుగుతాయని అధికారులు చెప్తున్నారు. అమరావతి నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మార్చి 15వ తేదీ నుంచి అమరావతి పనులు ప్రారంభం కానున్నాయి. అమరావతిలో వివిధ రకాల పనులు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా పనుల్లో జాప్యమైంది. ఎన్నికల సంఘం ఆదేశాలతో టెండర్ల ఖరారులో ఆలస్యం జరిగింది. తాజాగా టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ట్లు తెలిసింది. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా టెండర్లను ఖరారు చేయొద్దని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు 62 పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. రూ.42 వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే మరో 11 పనులకు కూడా టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వటంతో త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. మార్చి 15 నుంచి అమ రావతిలో పనులు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నుంచి జోరందుకోనున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి 30 వేల మంది కార్మికులతో అమరావతిలో పనులు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా ఇప్పటికే పూర్తి అయిన నేపథ్యంలో నిర్మాణ పనులు వేగంగా జరుగు తాయని అధికారులు చెప్తున్నారు.

మరోవైపు తెలుగుదేశం పార్టీ 2014-19 మధ్య న అధికారంలో ఉన్న సమయంలో రాజధాని అమరావతిలో ఎన్ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం తలపె ట్టిన సంగతి తెలిసిందే. అప్పట్లోనే దీనికి శంకుస్థాపన జరిగింది. అయితే 2019 ఎన్నికల్లో గెలిచి వైసీపీ అధికారంలోకి రావటంతో ఎన్ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం అటకెక్కింది. ప్రస్తుతం కూటమి సర్కారు అధికారంలోకి రావటంతో ఎన్ఆర్‌టీ ఐకాన్ భవనం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం నిర్మాణ కమిటీని నియ మించింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సీఈవో మెంబర్ కన్వీనర్ గా, టర్నర్ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ నుంచి ఒక సాంకేతిక సభ్యుడు, ఐదుగురు సభ్యులు ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## శ్రీవారి మెట్టు మార్గంలో దర్శన టోకెన్లు ఉచితం..

తిరుపతిలోని రైల్వేస్టేషన్, బస్టాండు, శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాల నుంచి భక్తులకు మాయమాటలు చెబుతున్నారు. తిరుపతిలో టైమ్ స్లాట్ టోకెన్లు పొందాలంటే కష్టమని.. తమతో వస్తే శ్రీవారిమెట్టు వద్ద క్షణాల్లో దర్శన టోకెన్లు ఇప్పిస్తామంటున్నారు. భక్తులు నిజమని నమ్మి ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ శ్రీవారిమెట్టు దగ్గరకు చేరుకుంటున్నారు. ఇక్కడ కాలినడకన వెళ్లే భక్తులకు రోజుకు మూడు వేలు టోకెన్లు మాత్రమే ఇస్తున్నారు. తీరా శ్రీవారి మెట్టు మార్గం దగ్గరకు వెళ్లిన భక్తులు టోకెన్లు అయిపోవడంతో ఉసూరుమంటూ కాలినడకన తిరుమల వెళ్తున్నారు.

టైమ్ స్లాట్ దర్శన టోకెన్ల పేరుతో తిరుపతి నుంచి శ్రీవారిమెట్టుకు ఆటోవాలాలు భక్తుల్ని తరలిస్తున్నారు. ఒక్కో ఆటో డ్రైవర్ 5 లేక 7 మంది భక్తుల బృందం నుంచి రూ.10 వేలకు పైగా వసూలు చేసినట్లు చెబుతున్నారు. శ్రీనివాసమంగాపురం నుంచి శ్రీవారిమెట్టు చేరుకునే ఒక్కో భక్తుడు నుంచి రూ.500 వసూలు చేశారంటున్నారు. దీంతో శ్రీవారిమెట్టు మార్గం దగ్గరకు భక్తుల భారీగ తరలిరావడంతో అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. ఆటోలు, కార్లు, బస్సులు భారీగా చేరుకోవడంతో 6 కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ అయ్యింది. మెట్టుమార్గంలో టీటీడీ 3వేల టైమ్ స్లాట్ టోకెన్లు మాత్రమే జారీ చేస్తుండగా.. అక్కడికి 10 వేలకు పైగా చేరుకున్న శ్రీవారి భక్తులు చేరుకున్నారు. అక్కడ కేవలం ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది మాత్రమే ఉండడంతో తొక్కిసలాట జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమైంది. ఆటో డ్రైవర్లు స్వలాభం కోసం ఇలా చేస్తుంటే.. సామాన్య భక్తులకు తిప్పలు తప్పడం లేదు.

వాస్తవానికి శ్రీనివాస మంగాపురం నుంచి శ్రీవారి మెట్టు వద్దకు వెళ్లడానికి ఆర్టీసీ బస్ సర్వీసు ఉంది. ఫ్రీ బస్ సర్వీసు కూడా ఉంది. కానీ, ఆటోవాలాలు చెప్పే మాయమాటలు విని కొందరు ఎక్కువ డబ్బులు చెల్లించి ఆటోలు ఎక్కుతున్నారు. తీరా శ్రీవారి మెట్టు వద్దకు వెళ్లేసరికి ట్రాఫిక్ జామ్. శ్రీవారి మెట్టు వద్ద జారీ చేసే టోకెన్ల సంఖ్య మూడు వేలే కాబట్టి.. టీటీడీ విజిలెన్స్ సిబ్బంది



వాహనాలన్నింటినీ ఒకేసారి పంపడం లేదు. శ్రీవారి మెట్టుకు దాదాపు కిలోమీటర్ దూరంలో బారికేడ్లు అడ్డం పెట్టి ఆపుతున్నారు. క్యూలైన్ ఖాళీ అయిన తర్వాత మళ్లీ కొన్ని వాహనాలను వదులుతున్నారు. దీంతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. శనివారం ఉదయం ఇదే పరిస్థితి అక్కడ కనిపించింది. టీటీడీ విజిలెన్స్ సిబ్బంది అరగంటకు పైగా ట్రాఫిక్‌ను ఆపడంతో.. దివ్య దర్శనం టోకెన్లు ఇప్పిస్తామని నమ్మించి భక్తులను తీసుకొచ్చిన ఆటోవాలాలు.. వాళ్లను అక్కడే దించేసి వెనక్కి వెళ్లిపోతున్నారు. తీరా అక్కడ దిగాక దివ్య దర్శనం టోకెన్లు దొరుకుతాయో లేదో తెలియని పరిస్థితి. 3వేల దివ్య దర్శనం టోకెన్ల కోటా అయిపోతే.. మళ్లీ కొండకు వెళ్లి సర్వదర్శనం చేసుకోవాల్సిందే. మరోవైపు, గంటల తరబడి ట్రాఫిక్ ఆగిపోవడంతో కొంతమంది భక్తులు అసహానానికి గురవుతున్నారు. ఈ విషయంలో టీటీడీ కలుగజేసుకుని ఒక పరిష్కారం ఆలోచించాలని భక్తులు కోరుతున్నారు.

# హైదరాబాద్ కంపెనీ ఆఫర్.. 100 షేర్లుంటే రూ.8000 లాభం..



హైదరాబాద్‌కి చెందిన పవర్ సెక్టార్ కంపెనీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈ కంపెనీలో షేర్లు ఉన్న వారికి బైబ్యాక్ పాలసీ ద్వారా 20 శాతం అదనంగా చెల్లించి కొనుగోలు చేస్తోంది. ప్రస్తుత రేటుతో పోలిస్తే 100 షేర్లకు రూ.8000 ఎక్కువ లాభం రానుంది. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని తాజాగా ప్రకటించింది. స్మాల్ క్యాప్ కేటగిరి పవర్ సెక్టార్ కంపెనీ నావా లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఇటీవల జరిగిన సమావేశంలో కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు షేర్ బై బ్యాక్ పాలసీకి ఆమోదం తెలిపినట్లు కంపెనీ వెల్లడించింది. టెండర్ ఆఫర్ ద్వారా రూ. 360 కోట్లు విలువైన సుమారు 72 లక్షల షేర్లు కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ బై బ్యాక్‌కి అర్హులైన వాటాదారులను నిర్ణయించేందుకు రికార్డు తేదీని కంపెనీ తాజాగా ప్రకటించడం జరిగింది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. రూ. 360 కోట్లతో రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల 72 లక్షల ఈక్విటీ షేర్లను టెండర్ మార్గంలో వాటాదారుగా నుంచి తిరిగి కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ. 500 పెట్టి కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. అంటే ప్రస్తుతం ఉన్న కంపెనీ షేర్ ధరతో పోలిస్తే ఇది సుమారు 20 శాతం అధికంగా ఉండడం గమనార్హం. ఇక ఈ షేర్ బై బ్యాక్ అమలు కోసం కంపెనీ ఫిబ్రవరి 28, 2025ని రికార్డు తేదీగా నిర్ణయించినట్లు వెల్లడించింది. అంటే ఆ రికార్డ్ తేదీ నాటికి షేర్లు కలిగి ఉండి బైబ్యాక్ పాలసీకి అంగీరిస్తే కంపెనీ ఒక్కో షేరుకు రూ.500 పెట్టి షేర్లను కొనుగోలు చేస్తుం ది. ఈ రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో నావా లిమిటెడ్ షేరు 1.70 శాతం నష్టపోయి రూ. 416 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 673.90 వద్ద ఉండగా కనిష్ఠ ధర రూ. 217.72 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 11 శాతం లాభాన్ని ఇవ్వగా, అలాగే గత నెల రోజుల్లో ఈ షేరు 5 శాతం నష్టపోయింది. అదే విధంగా గత ఆరు నెలల్లో ఈ షేరు సుమారు 11 శాతం నష్టాలు మిగిల్చింది. అదే గత ఏడాది కాలంలో 61 శాతం లాభాన్ని ఇచ్చింది.

# 70 నిమిషాల రూల్ ఆ టోల్ ప్లాజాలకు వర్తించదు..

ఫిబ్రవరి 17వ తేదీ నుంచి కొత్త ఫాస్టాగ్ రూల్స్ అమలులోకి వచ్చాయి. వాహనదారులకు 70 నిమిషాలు మాత్రమే సమయం ఉంటుందని, ఫాస్టాగ్ ఇనాక్టివ్‌గా ఉంటే డబుల్ ఛార్జీలు పడతాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ తెలిపింది. అయితే ఈ విషయంలో వాహనదారుల్లో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ క్లారిటీ ఇచ్చింది. ఆ టోల్ ప్లాజాలకు కొత్త రూల్స్ వర్తించవని భారీ ఊరట కల్పించింది.

వాహనదారులకు ఊరట కలిగించే వార్త చెప్పింది కేంద్రం. ఫాస్టాగ్‌కి సంబంధించి ఇటీవల నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జారీ చేసిన కొత్త రూల్స్‌పై క్లారిటీ ఇచ్చింది. ఫిబ్రవరి 17, 2025 నుంచి అమలులోకి వచ్చిన 70 నిమిషాల నిబంధనలు వాహనదారుల్లో గందరగోళానికి దారి తీసిన క్రమంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కీలక ప్రకటన చేసింది. జనవరి 28వ తేదీన ఎన్‌పీసీఐ జారీ చేసిన కొత్త మార్గదర్శకాలు జాతీయ రహదారులపై ఉండే టోల్ ప్లాజాలకు వర్తించవని స్పష్టం చేసింది. దీంతో వాహనదారులకు భారీ ఊరట లభించడంతో పాటు గందరగోళానికి తెరదించినట్లయింది.




టోల్ ప్లాజా రీడర్ వద్దకు చేరుకునే సమయానికి 60 నిమిషాల కంటే ఎక్కువ టైం వాహనం ఫాస్టాగ్ ఇనాక్టివ్‌లో ఉండడం, స్కాన్ చేసిన 10 నిమిషాల తర్వాత ఇనాక్టివ్‌లోకి వెళ్లిన సందర్భంగా సదరు ట్రాన్సాక్షన్‌ను తిరస్కరిస్తారంటూ ఎన్‌పీసీఐ కొత్త రూల్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఫాస్టాగ్ ఇనాక్టివ్‌లో ఉండి ట్రాన్సాక్షన్ తిరస్కరణకు గురైన సందర్భంలో డబుల్ టోల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ క్రమంలో వాహనదారుల్లో గందరగోళం నెల కొంది. అసలు ఈ రూల్ ఏంటో చాలా మందికి అర్థం కాలేదని చెప్పవచ్చు. అయితే వాహనం టోల్ ప్లాజా దాటినప్పుడు ఫాస్టాగ్ స్టేటస్ విషయంలో ఫాస్టాగ్ జారీ చేసిన బ్యాంక్, టోల్ పేమెంట్ అందుకున్న బ్యాంకుల మధ్య ఏర్పడుతున్న వివాదాల పరిష్కారం కోసం ఎన్‌పీసీఐ ఈ కొత్త రూల్స్ తీసుకొ చ్చినట్లు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది.

అన్ని జాతీయ రహదారులపై ఉండే టోల్ ప్లాజాలు ఇప్పటికే ఐసీడీ 2.5 ప్రోటోకాల్ పాటిస్తున్నాయని ఎన్‌హెచ్‌ఏఐ స్పష్టం చేసింది. దీని కింద ఫాస్టాగ్ కస్టమర్లు టోల్ ప్లాజాకు చేరుకునే ముందు ఎప్పుడైనా రీఛార్జ్ చేసుకునే వెసులుబాటు ఉందని, ఇక్కడ 70 నిమిషాల రూల్ వర్తించదని నొక్కి చెప్పింది. అయితే, ఈ కొత్త రూల్స్ రాష్ట్ర రహదారులపై ఉన్న టోల్ ప్లాజాలకు వర్తిస్తాయని, రాష్ట్ర రహదారులపై ఉన్న టోల్ గేట్లు ప్రస్తుతం ఐసీడీ 2.4 ప్రోటోకాల్‌ను పాటిస్తున్నట్లు తెలిపింది. అయితే, వాటిని సైతం ఐసీడీ 2.5 ప్రోటో కాల్‌కి మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపింది. అయితే టోల్ ప్లాజాల వద్ద ఎలాంటి ఇబ్బందులు పడకుండా వాహనదారులు తమ ఫాస్టాగ్ వాలెట్‌ను ఆటో మేటిక్‌గా రీఛార్జి చేసుకునేలా యూపీఐ సహా సేవింగ్స్ అకౌంట్, కరెంట్ అకౌంట్‌తో లింక్ చేసుకోవాలని జాతీయ రహదారుల సంస్థ సూచించింది. రాష్ట్ర రహదారులపై ప్రయాణించే వారికి 70 నిమిషాల రూల్ వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి. ఇనాక్టివ్ ఫాస్టాగ్ ఉన్న వారు కచ్చితంగా చెక్ చేసుకుని యాక్టివ్ చేసుకోవాలి. లేదంటే డబుల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది.

# ఉబర్ బుక్ చేస్తున్నారా? క్యాష్ పేమెంట్ మాత్రమే..

ఉబర్ ఆటోలు బుక్ చేస్తున్నారా? ఇకపై క్యాష్ పేమెంట్ మాత్రమే చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు కొత్త నిబంధనలు, షరతులు మార్చింది ఉబర్ సంస్థ. నేరుగా ఆటో డ్రైవర్‌కే క్యాష్ పేమెంట్స్ చేయాలని తెలిపింది. నగరవాసులు కచ్చితంగా ఈ వివరాలు తెలుసుకోవాలి.

హైదరాబాద్ సహా ముఖ్యనగరాల్లో ఉబర్ ఆటో సేవలు వినియోగించుకుంటున్న కస్టమర్లకు బిగ్ అలర్ట్. క్యాబ్ అగ్రిగేటర్ ఉబర్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆటోలు బుక్ చేశాక నగదు రూపంలోనే నేరుగా ఆటో డ్రైవర్‌కే పేమెంట్లు చేయాలని పేర్కొంది. అంటే ఆటో డ్రైవర్, ప్రయాణికుడి మధ్య జరిగే ట్రాన్సాక్షన్ల విషయంలో ఉబర్ జోక్యం చేసుకోదు. ఈ మేరకు సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్ విధానాన్ని అందిపుచ్చుకోవడంలో భాగంగానే ఉబర్ సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కొత్త విధానాన్ని ఫిబ్రవరి 18, 2025 నుంచే అమలులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ఆటోల నుంచి ఇకపై ఎలాంటి కమీషన్ సైతం వసూలు చేయమని ఉబర్ సంస్థ తన బ్లాగ్ పోస్టులో పోర్కొంది.

ఉబర్ యాప్ ద్వారా ఇకపై మీరు ఆటో రిక్షా బుక్ చేసినప్పుడు మీకు సమీపంలో ఉన్న ఆటో డ్రైవర్లతో



అనుసంధానం చేస్తుంది. బుక్ అయ్యాక పేమెంట్లు నేరుగా సదరు ఆటో డ్రైవర్‌కి నగదు రూపంలో చెల్లించాలి. లేదా డ్రైవర్ సూచించిన యూపీఐకి పేమెంట్లు చేయొచ్చు. ఉబర్ క్రెడిట్స్ సహా ఉబర్ సంబంధిత ఇతర ప్రమోషనల్ ఆఫర్లు ఈ రైడ్లకు వర్తించవని కస్టమర్లు గుర్తుంచుకోవాలి. అలాగే సదరు ట్రిప్?కి సంబంధించి ఆటో డ్రైవర్ల నుంచి ఎలాంటి కమీషన్ ఛార్జులు సైతం వసూలు చేయబోమని ఉబర్ తన బ్లోగ్ పోస్టులో తెలిపింది. క్యాన్సిలేషన్లకు సంబంధించి కూడా ఏ ఛార్జీలు విధించబోమని ఉబర్ పేర్కొంది.

రైడ్ బుకింగ్ సమయంలో ఉబర్ యాప్ కేవలం ధర మాత్రమే సూచిస్తుంది. అలాగని అదే ఫైనల్ రేటు కాదని గుర్తుంచుకోవాలి. ఆటో డ్రైవర్, ప్రయాణి కుల పరస్పర అవగాహనతో తుది మొత్తా న్ని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. అంటే ఇకపై ఆటో డ్రైవర్లు పూర్తిగా స్వతంత్రంగా వ్యవహరిస్తారని ఉబర్ తెలిపింది. తమ సంస్థ కేవలం రైడర్లకు కనెక్ట్ చేసే ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లా మాత్రమే వ్యవహరి స్తుందని స్పష్టం చేసింది. ఇప్పటికే ఓలా, ర్యాపిడో కమీషన్ ఆధారంగా కాకుండా ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో సర్వీసులు అందించే సేవలు ప్రారంభించాయి. అంటే ట్రిప్‌కు కమీషన్ కాకుండా ప్లాట్ ఫామ్ వాడుకునేం దుకు డ్రైవర్లు కొంత చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి ట్రిప్‌కి కమీషన్ అనేది ఉండదు. ఒక్కసారి చెల్లించి ఆటో ట్రైవర్లు రైడర్లతో కనెక్ట్ కావచ్చు. ఆపైన రైడ్‌కి ఎంతైనా ధర నిర్ణయించుకోవచ్చు.

# ఈసారి ఉద్యోగులు, పెన్షనర్లకు నిరాశే..

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి డియర్‌నెల్ అలవెన్స్ డియర్‌నెస్ రిలీఫ్ సమీక్ష ప్రకటన వచ్చే నెలలోనే ఉంటుంది. అయితే, డీఏ పెంపు అనేది జనవరి, 2025 నుంచే అమలులోకి వస్తుంది. డీఏ, డీఆర్‌పై సమీక్ష అనేది ప్రతి ఏడాది రెండు సార్లు (జనవరి, జులై)లో ఉంటుంది. ఇది ఆల్ ఇండియా కన్సూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రీయల్ వర్కర్స్ ప్రకారం ఉంటుంది. సీపీఐ అనేది ద్రవ్యోల్బణాన్ని సూచిస్తుంది. దీని ప్రకారమే డీఏ ఎంత పెంచాలనేది కేంద్రం నిర్ణయిస్తుంది. ఈసారి డీఏ పెంపు చాలా తక్కువగా ఉండవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డిసెంబర్ నెలకు సంబంధించిన కన్సూమర్ ప్రైస్ ఇండెక్స్ (ద్రవ్యోల్బణం) గణాంకాలను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది. కాబట్టి జులై- డిసెంబర్ 2024కి సంబంధించిన పూర్తి డేటా అందుబాటులో ఉంది. దీని ప్రకారమే జనవరి 2025 డీఏ సమీక్ష ఉంటుంది. అయితే, లెబర్ బ్యూరో ప్రకారం డిసెంబర్ 2024లో కన్సూమర్ ప్రైస్ ఇండెక్స్ ద్రవ్యోల్బణం 0.8 పాయింట్లు తగ్గి 143.7గా నమోదైంది. సీబీఐ ఐడబ్ల్యూ ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు 2 శాతంగా ఉండనుందని అంచనా.



ఇది జనవరి 2025 నుంచి అమలు కానుంది. 7వ వేతన సంఘం ప్రకారం ఇప్పటికే డీఏ అనేది 54 శాతానికి చేరుకుంది. ఇప్పుడు మరో 2 శాతం పెంచినట్లయితే 56 శాతానికి చేరనుంది. అయితే, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈసారి డీఏ, డీఆర్ పెంపు 3 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. కానీ, కన్సూమర్ ప్రైస్ ఇండెక్స్ దిగివచ్చింది. దీంతో జనవరి- జూన్ 2025 కాలానికి గానూ డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతంగా పెంచవచ్చని అంచనా వేస్తున్నారు. డీఏ, డీఆర్ అనేది గడిచిన 12 నెలల సీపీఐ-ఐడబ్ల్యూ గణాంకాల సగటు ఆధారంగా నిర్ణయిస్తారు. జులై 2024 నుంచి డీఏ అనేది 53.65 శాతంగా ఉంది. సీపీఐ అనేది పెరుగుతూ తగ్గుతూ వచ్చిన క్రమంలో డీఏ, డీఆర్ పర్సంటేజ్ క్రమంగా పెరిగింది. జనవరి 2025 తుది లెక్కల ప్రకారం డీఏ అనేది 55.98 శాతం ఉంటుందని 7వ వేతన సంగం ఫార్ములా ప్రకారం అంచనా వేస్తున్నారు. కేంద్ర కేబినెట్ ఉద్యోగులకు డీఏ పెంపుపై మార్చి 2025లో నిర్ణయం తీసుకోవచ్చు. గతంలోని ప్రకటనలు చూసుకుంటే జనవరి డీఏ పెంపుపై మార్చి మొదటి వారంలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటోంది.

# ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్(అప్స) నంద్యాల జిల్లా, నంద్యాల పట్టణ కమిటీ ఎన్నిక

**రాయలసీమ జోనల్ అప్స అధ్యక్షులు దండే దస్తగిరి ఆధ్వర్యంలో జరిగిన కమిటీ ఎన్నికలు**



రాయలసీమ రీజియన్ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దండే దస్తగిరి ఆధ్వర్యంలో బాలచంద్ర సమత స్కూల్ నందు జరిగిన ప్రైవేట్ స్కూలు కరస్పాండెంట్ ల సమావేశంలో జిల్లా నూతన కమిటీ మరియు పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అప్స ఎన్నికల కమిటీ పరిశీలకుడు పడకండ్ల సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా దండే దస్తగిరి మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల అభ్యున్నతికి, ప్రైవేటు పాఠశాలల సమస్యలను పరిష్కరించడానికి ఈ కమిటీలు దోహదపడతాయని, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లకు ఏ సమస్య వచ్చినా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్స) తరపున అండగా ఉంటామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా బత్తిన వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా ఎం.జీ.వీ రవీంద్రనాథ్, కార్యదర్శిగా వాసుదేవారెడ్డి, కోశాధికారిగా సి. ఆరిఫ్, ఉపాధ్యక్షులుగా ఎస్.నాగరాజ రావు, సహాయ కార్యదర్శిగా రాజనాల సుధాకర్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే నంద్యాల పట్టణ గౌరవ అధ్యక్షులుగా ఎస్. రసూల్ ఆజాద్, అధ్యక్షులుగా సమత బాలచంద్రుడు, కార్యదర్శిగా శ్రీనివాస పాండే, కోశాధికారిగా న్యాయమతుల్లా, ఉపాధ్యక్షులుగా టైటాస్ విజయకుమార్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాసులు, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజులలో ప్రైవేటు పాఠశాలల తరపున మంచి కార్యక్రమాలు, అలాగే బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు తక్కువ ఫీజులలో విద్యాబోధన గురించి ఈ సమావేశంలో చర్చించినట్టు పడకండ్ల సుబ్రహ్మణ్యం తెలిపారు.

# భారత్‌లోకి టెస్లా ఎంట్రీ. మస్క్‌పై ట్రంప్ అసంతృప్తి

అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ సంస్థ, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా భారత్ మార్కెట్‌లోకి ఎంట్రీ కోసం వేగంగా అడుగులు వేస్తుంది. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. టెస్లా సీఈవో మస్క్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీ తర్వాత టెస్లా కీలక చర్యలు తీసుకుందని పలు నివేదికలు చెబుతున్నాయి. భారత్‌లో ప్లాంట్ ఏర్పాటుకు మస్క్ ప్రయత్నాలు ప్రారంభించడంపై అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ఈవీ దిగ్గజం టెస్లా.. త్వరలోనే భారత మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఇప్పటికే భారత్‌లో నియామక ప్రక్రియ ప్రారంభించిన విషయం తెలిసిందే. షోరూంల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీల వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలనే ఎలాన్ మస్క్ ప్రణాళిక 'అన్యాయమే' అని ఆయన వ్యాఖ్యానించారు. మస్క్ పక్కన ఉండగానే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇరువురూ కలిసి ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌లోకి టెస్లా ఎంట్రీపై ట్రంప్ మాట్లాడారు.

"ఈ ప్రపంచంలోని ప్రతి దేశం అమెరికాను వినియోగించుకోడానికి ప్రయత్నిస్తోంది. భారీ సుంకాలతో మానుంచి లబ్ధి పొందాలని చూస్తుంటారు.. దీంతో ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయించడం కష్టంగా మారుతోంది. ఇందుకు ఉదాహరణ భారతే..! ఇప్పుడు ఆయన (మస్క్) భారత్‌లో ప్లాంట్ ఏర్పాటుచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన వరకు అది మంచిదే కావొచ్చు.. కానీ, అమెరికా పరంగా ఇది చాలా అన్యాయమైన నిర్ణయమే" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో గతవారం జరిగిన భేటీని ట్రంప్ గుర్తుచేసుకున్నారు. ఇరువురి భేటీలో ఎలక్ట్రిక్ కార్లపై అధిక సుంకాల విషయాన్ని మోదీతో తాను ప్రస్తావించినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడం సహా వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోసం భారత్, అమెరికాలు కలిసి పనిచేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు వెల్లడించారు. ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా




చీఫ్‌తో మోదీ సమావేశమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆ సంస్థ భారత్‌లో నియామకాలు చేపట్టింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచే కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. అయితే, విద్యుత్ వాహనాలు తయారీ ప్లాంట్ ఏర్పాటుపై టెస్లా ఇంకా నిర్ణయం తీసుకోలేదు. భారత్‌లోని పలు నగరాల్లో షోరూమ్‌లను తెరిచేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఓ నివేదిక ప్రకారం తొలి రెండు షోరూమ్‌ల ఏర్పాటుకు దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాలను ఎంపిక చేసినట్లు నివేదిక తెలిపింది.

# పని లేని వారంతా దోమలు పట్టి డబ్బులు సంపాదించొచ్చు..

ఏ పనీ చేయకుండా ఇంట్లో కూర్చునే వాళ్లను ఎగతాళి చేసేందుకు.. ఇంట్లో కూర్చుని ఈగలు కొడుతున్నావా అంటుంటారు. కానీ ఇలా చేస్తే కూడా డబ్బులు వస్తాయంటోంది ఫిలిప్పీన్ దేశం. అయితే ఈగలకు బదులుగా దోమలు. వాటిని చంపినా, బతికుండగానే పట్టుకొచ్చిన డబ్బులు ఇస్తామని ప్రకటించింది. ముఖ్యంగా ఐదు దోమలు పట్టిస్తే రూ.1.50 (రూపాయిన్నర) ఇవ్వబోతున్నట్లు వివరించింది. దీంతో చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ల వరకు దీన్ని ఉపయోగించుకోవాలని దోమల వేట సాగిస్తున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఎలాంటి పనీ పాట లేకుండా ఇంట్లో ఉత్తిగా తిని కూర్చునే వాళ్లను తిట్టేందుకు.. ఏంట్రా ఇంట్లో కూర్చుని ఈగలు ఊపుతున్నావా అంటూ అంటుంటాం. కానీ ఇలా చేయడం కూడా ఓ పనేనని, అందుకు డబ్బులు కూడా వస్తాయని చెబుతోంది ఓ దేశం. అయితే ఇక్కడ ఈగలకు బదులుగా దోమలు పట్టాలని, అలా చేస్తే డబ్బులు కూడా చెల్లిస్తామంటోంది. చనిపోయిన లేదా బతికున్న ఐదు దోమలను పట్టిస్తే.. రూపాయిన్నర (రూ.1.50) ఇస్తామని వివరిస్తోంది. మరి ఇలాంటి బంపరాఫర్ ప్రకటించిన దేశం ఏది, ఇందులు ఇలాంటి నిర్ణయం తీసుకుందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా నగరానికి సమీపంలో ఉన్న అడిషన్ హిల్స్ పట్టణ గ్రామంలో లక్షకు పైగా జనాభా నివాసం ఉంటోంది. ఈ మధ్య కాలంలో అక్కడ దోమలు ఎక్కువ అయ్యాయట. ఈక్రమంలోనే అనేక మందికి డెంగీ, ఇతర అనారోగ్య సమస్యలు వస్తున్నాయట. వీటన్నిటికి దోమలే కారణం కాగా.. ఇటీవలే ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. అంతేకాకుండా ఫిబ్రవరి 1వ తేదీ వరకే 28 వేల 234 మంది డెంగీ బారిన పడ్డారు. దీంతో ఈ గ్రామస్థులు అంతా తెగ ఆందోళన చెందుతున్నారు.

కేసులు అంతకంతంకూ పెరగడం, మరణాలు కూడా మొదలు కావడంతో గ్రామ నాయకుడు ఓ అద్భుతమైన ప్లాన్ వేశాడు. తమ గ్రామంలోంచి దోమలను తరిమేసేందుకు ఓ వినూత్నమైన ప్రయోగం చేపట్టారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రజలందరికీ.. బంపరాఫర్ ఇస్తూ దోమలు పట్టి తెచ్చిన వాళ్లకు డబ్బులు ఇస్తామని ప్రకటించారు. అయితే అవి బతికి ఉన్నా, చనిపోయినా ఫర్వాలేదని.. ఐదు దోమలకు గాను ఒక ఫిలిప్పీన్ పెసో (భారత కరెన్సీలో రూపాయిన్నర అంటే రూ.1.50) ఇస్తామని చెప్పారు.

దీంతో గ్రామస్థులతో పాటు ఇతర దేశాలు సైతం షాక్ అవుతున్నాయి. ఇదెక్కడి ఆఫర్ సామీ ఇంటూ పలువురు నెటిజెన్లు కామెంట్లు కూడా చేస్తున్నారు. కానీ ఆ గ్రామస్థులు మాత్రం ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని దోమలు పట్టుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ల వరకు దోమలను చంపడమే లక్ష్యంగా



పెట్టుకుని.. ఇంటితో పాటు ఆవరణ, మురుగు కాలువలు, రోడ్లపై తిరుగుతున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధిన వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈక్రమంలోనే పలువురు మా గ్రామం కూడా ఇలాంటి ఆఫరిస్తే.. వేలు సంపాదించేవాడిని నేనంటూ ఓ నెటిజెన్ చెప్పుకొచ్చాడు. దోమల బ్యాట్‌తోనే క్రికెట్ ఆడుతూ.. పాకెట్ మనీ సంపాదించుకునేవారిమంటూ మరికొంత మంది తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. మరి ఈ ఆఫర్ వింటే మీకేమనిపిస్తుందో కామెంట్ల రూపంలో చెప్పేయండి.

# ఎవరినో గెలిపించే ప్రయత్నం..

ప్రభుత్వ వ్యవస్థలో సంస్కరణల కోసం ఎలాన్ మస్క్ సారథ్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటుచేశారు. అమెరికాలో పన్ను చెల్లింపు దారుల సొమ్మును వివిధ దేశాల కోసం ఖర్చు పెడుతున్నారని, వాటన్నింటినీ నిలిపివేస్తున్నట్లు ఇటీవల మస్క్ ప్రకటించారు. ఇందులో భాగంగా భారత్‌లో ఓటింగ్ శాతం పెంచడానికి అందజేస్తోన్న రూ.187 కోట్లతో పాటు బంగ్లాదేశ్‌లో రాజకీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి కేటాయించిన రూ.215 కోట్లు సహా పలుదేశాలకు కేటాయించిన సాయాన్ని కూడా డోజ్ రద్దు చేసింది. భారత ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్లు (రూ.187 కోట్లు) ఆర్థిక సాయాన్ని ఇటీవల యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని మరోసారి సమర్థించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. సంచలన వాఖ్యలు చేశారు. భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోడానికి మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రయత్నించారంటూ పరోక్షంగా ఆరోపించారు.

మియామీలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన మరోసారి ఈ నిధుల అంశాన్ని ప్రస్తావించారు. "భారత్‌లో ఓటింగ్ శాతం పెంచడానికి మనం ఎందుకు 21 మిలియన్ డాలర్లను ఖర్చు చేయాలి? బహుశా మరెవర్నో గెలిపించేందుకు వారు (బైడెన్ ప్రభుత్వం) ప్రయత్నించినట్లు అర్థమవుతోంది. దీని గురించి భారత ప్రభుత్వానికి తప్పనిసరిగా తెలియజేయాలి.. అదే కీలక ముందడుగు అవుతుంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఈ నిధుల రద్దు అంశంపై దేశంలో రాజకీయ దుమారం రేగుతోంది. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

రెండు రోజుల కిందట కూడా ఈ నిధుల రద్దు గురించి మాట్లాడారు. "భారత్‌కు మనమెందుకు 21 మిలియన్ డాలర్లు (రూ.187 కోట్లు) ఇవ్వాలి. వాళ్లదగ్గరే బోల్డంత డబ్బు ఉంది. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు వసూలు చేస్తోన్న దేశాల్లో అది ఒకటి. ఈ విషయంలో అమెరికా ఎన్నడూ భారత్‌ను అందుకోలేదు... నాకు భారతీయులు, ఆ దేశ ప్రధాని మోదీపై చాలా గౌరవం ఉంది. కానీ, వారి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి డబ్బులు ఇవ్వాలా? మరి మన దేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉంది..?" అని ట్రంప్ ప్రశ్నించారు. యూఎస్ఎఐడీ ద్వారా పలు దేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు అమెరికా నిధులు అందజేస్తోంది. అయితే, ఇదో నేర సంస్థ అని, రాడికల్స్ దీన్ని నడుపుతున్నారంటూ డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్‌లు ఆరోపిస్తూ ఇతర దేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విధించారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఫిబ్రవరి 16న జాబితా ప్రకటించింది.

ఉత్తేజిత దినపత్రిక

# తెలంగాణలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదు

తెలంగాణ ప్రజలకు అలర్ట్. రాష్ట్రంలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదైంది. యాదాద్రి జిల్లా నేలపట్లలో వారం క్రితం వెయ్యి కోళ్లు మృతి చెందగా.. తాజాగా బర్డ్ ఫ్లూ పాజిటివ్‌గా నిర్ధరణ అయింది. దీంతో ఆ గ్రామంలో పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. గ్రామానికి 10 కి.మీ చికెన్ విక్రయాలపై ఆంక్షలు విధించారు. చికెన్ తినే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ గతకొన్ని రోజులుగా బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. ఏపీలో లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. అధికారిక లెక్కల ప్రకారం.. 5 లక్షల కోళ్లు చనిపోయాయి. ఏపీలోని గోదావరి జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కేసులు వెలుగులోకి వచ్చాయి. దీంతో అప్రమత్తమైన తెలంగాణ సర్కార్.. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. ఏపీ నుంచి వచ్చే కోళ్ల వాహనాలను వెనక్కి పంపుతున్నారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ కోళ్లు చనిపోతున్నాయి. తాజాగా.. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రాష్ట్రంలో మొదటి బర్డ్ ఫ్లూ కేసు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.



గత వారం రోజుల క్రితం యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని ఓ కోళ్లఫామ్‌లో దాదాపు వెయ్యి కోళ్లు చనిపోయాయి. విషయం తెలుసుకున్న పశుసంవర్ధకశాఖ అధికారులు కోళ్ల శాంపిల్స్‌ను టెస్ట్‌లకు పంపించారు. తాజాగా.. ఆ కోళ్ల మృతిపై రిపోర్ట్స్ వచ్చాయి. రిపోర్ట్స్‌లో బర్డ్ ఫ్లూ పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన తొలి కేసు ఇదే. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నేలపట్ల గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. గ్రామం నుంచి పది కిలోమీటర్ల పరిధిలో ఎవరూ కోళ్లను విక్రయించటానికి వీళ్లేదని ఆదేశాలు జారీ చేశారు. ఇక నల్గొండ జిల్లా కేతపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలోని గత కొన్ని రోజుల క్రితం కోళ్లు మృతి చెందాయి. పలువురి రైతులకు చెందిన ఫారాలలో బర్డ్ ఫ్లూ కారణంగా దాదాపు 7 వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. హైదరాబాద్ నుండి వచ్చిన జోనల్ డాక్టర్లు కోళ్లకు చికిత్స అందించినా ఫలితం లేకపోయిందని పౌల్ట్రీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 7000 కోళ్ల మరణంతో దాదాపు 3 లక్షల నష్టం చవిచూసినట్లు వాపోయారు. అధికారులు జేసీబీల సాయంతో చనిపోయిన కోళ్లను పూడ్చిపెట్టారు. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ రాష్ట్రంలోని చికెన్ విక్రయాలపై పడింది. ప్రజలు చికెన్ వంటకాలు తినేందుకు జంకుతున్నారు. గత 15 రోజుల క్రితం వరకు కేజీ చికెన్ రూ. 240 వరకు ఉండగా.. ప్రస్తుతం రూ.160 వరకు పడిపోయింది. సేల్స్ సగానికి పైగా తగ్గిపోయాయి. హైదరాబాద్‌లో చికెన్ బిర్యానీపైనా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ పడింది. ప్రజలు చికెన్‌కు బదులుగా చేపలు, మటన్ తినేందుకు మొగ్గు చూపుతున్నారు. చికెన్‌ను సరైన టెంపరేచర్ వద్ద ఉడికించి తింటే ఏ ప్రమాదం ఉండదని డాక్టర్లు, నిపుణులు చెబుతున్నా.. ప్రజలు మాత్రం తినేందుకు ఇష్ట పడటం లేదు. దీంతో చికెన్ వ్యాపారులు, పౌల్ట్రీ రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నడిరోడ్డుపై తండ్రిని చంపిన కొడుకు

హైదరాబాద్ కుషాయిగూడలో దారుణం ఘటన చోటు చేసుకుంది. కన్న తండ్రిని ఓ కుమారుడు కిరాతకంగా హత్య చేశాడు. పట్టపగలు అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై కత్తితో విచక్షణారహితంగా పొడిచి హతమార్చాడు. హత్య జరిగే సమయంలో చాలా మంది అక్కడే ఉన్నా.. వేడుక చూశారే తప్ప అతడ్ని రక్షించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. కుటుంబ కలహాల కారణంగానే హత్య జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

హైదరాబాద్ కుషాయిగూడలో దారుణం చోటు చేసుకుంది. పట్టపగలు నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే.. ఓ కుమారుడు కన్న తండ్రిని హతమార్చాడు. కత్తితో విచక్షణారహితంగా పొడిచి దారుణంగా చంపేశాడు. ఈ ఘటన స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. కుషాయిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ లాలాపేటకు చెందిన ఆరెల్లి మొగిలి, అతని కుమారుడు సాయి కుమార్ ఇద్దరూ కూడా ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పని చేస్తున్నారు. అయితే తండ్రి మొగిలి మద్యానికి బానిసయ్యాడు. వచ్చే డబ్బులు మొత్తం తాగుడుకు ఖర్చు పెడుతూ ప్రతి రోజూ ఇంట్లో గొడవకు దిగేవాడు. తాగి గొడవ చేయవద్దని కుమారుడు సాయికుమార్ ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోలేదు.

దీంతో విసిగిపోయిన కుమారుడు తండ్రి మొగిలిని హతమార్చేందుకు సిద్ధమయ్యాడు. అందుకు సమయం కోసం ఎదురు చూశాడు. ఇవాళ మధ్యాహ్నం లాలాపేట ఇంటి నుంచి మొగిలి ఆర్టీసీ బస్సులో బయలుదేరగా.. అతడిని సాయి కుమార్ తన బైక్‌పై వెంబడించాడు. ఈసీఐఎల్ బస్ టెర్మినల్ వద్ద తండ్రి మొగిలి బస్సు దిగగా.. ఆ వెంటనే ఆకస్మాత్తుగా అతడిపై దాడికి తెగబడ్డాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితగా పొడిచాడు. తండ్రి మొగిలి తప్పించుకునే ప్రయత్నం చేసినా.. వెంబడించి వేటాడి దారుణంగా పొడిచి చంపాడు. అందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడే ఉన్న సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. మొగిలిని కుమారుడు హత్య చేస్తుంటే.. అక్కడ ఉన్నవారు వేడుక చూశారే తప్ప ఏ ఒక్కరూ కూడా రక్షించే ప్రయత్నం చేయలేదు. కొందరైతే తమ సెల్‌ఫోన్లలో హత్యోదంతాన్ని వీడియోలు తీశారు. సాయి కుమార్ అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత.. తీవ్రంగా గాయపడిన మొగిలిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సమీపంలో ఉన్న శ్రీకర హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాల కారణంగానే తండ్రి మొగిలిపై సాయికుమార్ దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. విచారణను కొనసాగిస్తున్నారు.

## రూ.3 వేల కోట్లతో, డిప్యూటీ సీఎం కీలక ప్రకటన

తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్ చెప్పారు. రూ.3 వేల కోట్లతో స్వయంఉపాధి పథకాలను అమలు చేస్తామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. మరీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కొత్త పథకాలు అమలు చేయనున్నట్లు చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఇప్పటికే రైతులకు రైతుభరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేసింది. త్వరలోనే చేనేత రుణాలు సైతం మాఫీ చేస్తామని స్పష్టం చేసింది. తాజాగా.. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు గుడ్‌న్యూస్ చెప్పింది. రూ.3 వేల కోట్లతో స్వయంఉపాధి పథకాలను తీసుకొస్తామంది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రానున్న రెండు నెలల్లో ఈ పథకాలు అమలు చేయాలని భట్టి అధికారులను ఆదేశించారు. స్వయం ఉపాధి పథకాల అమలు కోసం సంబంధిత శాఖలు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.



ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సంక్షేమ శాఖల్లోని హాస్టల్స్, గురుకులాలకు సంబంధించిన అద్దెలు, డైట్ బిల్లులు పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లించాలని స్పష్టం చేశారు. పోడు భూముల్లో సోలార్ పవర్ ఆధారంగా సాగు విస్తీర్ణం కూడా పెంచాలన్నారు. రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు రైతులకు మేలు జరిగేలా కొత్తగా అవకాడో, వెదురు వంటి పంటల సాగుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రెండేళ్లలో ఫలితాలు వచ్చేలా చేయాలని అధికారులకు సూచించారు. సంక్షేమ శాఖల్లో పథకాల అమలు కోసం ఎన్ని నిధులైనా ఖర్చుచేస్తామని ఈ సందర్భంగా భట్టి స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.3 వేల కోట్లతో పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. గురుకులాలు, హాస్టల్స్ పెండింగ్ బిల్లులపై సంబంధిత అధికారులు బాధ్యత తీసుకుని ఆర్థికశాఖ నుంచి ఎప్పటికప్పుడు వీటిని మంజూరు చేయించుకోవాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నిధుల ఖర్చుకు వినియోగపత్రాలు సమర్పించి, వెంటనే నిధులు రాబట్టాలన్నారు. సంక్షేమ గురుకులాలు, హాస్టల్స్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారుల పర్యటనలు నిరంతరం కొనసాగాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ఖర్చుపై అధికారులు నిరంతరం సమీక్ష నిర్వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఆవాసాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ఎత్తిపోతల పథకాలకు ఆలస్యం చేయకుండా వెంటనే మరమ్మతులు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి అధికారులకు సూచించారు.

## మార్చి 1 నుంచి నిప్పుల కుంపటే..

తెలంగాణలో సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 10 గంటల నుంచి మాడు పగిలే ఎండల తో ప్రజలు అల్లాడిపోతు న్నారు. మార్చి 1 నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావారణ శాఖ అధికారులు హెచ్చరి స్తున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అవసరం ఉంటేనే బయటకు వెళ్లాలని సూచిస్తున్నారు. తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఈ ఏడాది చాలా త్వరగా ఎండా కాలం సీజన్ మొదలైంది. జనవరి చివరి వారం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇక ఫిబ్రవరి నుంచి పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయటపెట్టేందుకు ప్రజలు జంకుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుండటంతో హైదరాబాద్‌తో పాటు పలు ప్రధాన నగరాల్లోని రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం పూట ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు.

రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మార్చి 1 నుంచి తెలంగాణ నిప్పుల కుంపటిగా మారటం ఖాయమని అంటున్నారు.

రానున్న 5 రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత తక్కువగా ఉన్నా.. ఆ తర్వాత మాత్రం భానుడి భగభగలు తప్పవని అంటున్నారు. ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం 35.3 డిగ్రీల నుంచి 38.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేటలో అత్యధికంగా 38.2 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లో 38.1 డిగ్రీలు, నిర్మల్ జిల్లా గింగాపూర్‌లో 38.1 డిగ్రీలు, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దముద్నూర్‌లో 38 డిగ్రీల చొప్పున టెంపరేచర్ రికార్డయింది. ఇక ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. శుక్రవారం రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 16,293 మెగావాట్లు నమోదైనట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఇలా అత్యధిక డిమాండ్ నమోదవడం ఫిబ్రవరి నెలలో ఇది నాలుగోసారని చెప్పారు. గత ఏడాది మార్చి 8న అత్యధిక డిమాండ్ 15,623 మెగావాట్లు నమోదు కాగా.. ఫిబ్రవరి 5న 15,820 మెగావాట్లు నమోదై ఆ రికార్డును దాటేసింది. మళ్లీ ఈ నెలలోనే 10, 19 తేదీల్లో అంతకుమించి నమోదైనట్లు చెప్పారు. తాజాగా శుక్రవారం మళ్లీ అత్యధిక డిమాండ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎప్పుడూ మార్చిలో అత్యధిక డిమాండ్ నమోదయ్యేదని.. ఈసారి మాత్రం ముందే నమోదైనట్లు చెప్పారు. ఇక ఎండలకు బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. ఉదయం 11 తర్వాత బయటకు వెళ్లకపోవటమే మంచిదని సూచిస్తున్నారు.

## చికెన్ ఉడకలేదని ట్విట్టర్‌లో ఫిర్యాదు..

చికెన్ ఉడకలేదని కస్టమర్ ఫిర్యాదు చేయటంతో రెస్టారెంట్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసిన జీహెచ్ఎంసీ ఫుడ్ సెఫ్టీ అధికారులు. ఆన్‌లైన్‌లో ఓ కస్టమర్ ఫుడ్ ఆర్డర్ పెట్టగా.. ఉడికీఉడకని చికెన్ ఐటం పంపించటంతో ఆగ్రహంతో అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు నోటీసులు జారీ చేశారు. డెలివరీ బాయ్ పెట్టిన ఆర్డర్ ఇంటికి తెచ్చి ఇచ్చాడు. పార్శిల్ ఓపెన్ చేసి ఒక ముక్క తిన్నాడో లేదో.. ఏదో తేడా కొట్టింది. చికెన్ ఏమాత్రం ఉడకలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన సదరు వినియోగదారుడు రెస్టారెంట్‌పై తెలంగాణ ఫుడ్ సెఫ్టీ అధికారులకు ట్విట్టర్‌లో ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన ఫుడ్ సెఫ్టీ అధికారులు రెస్టారెంట్‌కు షాక్ ఇస్తూ నోటీసులు జారీ చేసారు.

ఉడకని చికెన్, అపరిశుభ్రత కారణంగా జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు నెక్సెస్ మాల్‌లోని చైతన్య ఫుడ్ కోర్టు యజమానికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ఫుడ్ సెఫ్టీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 10న ఓ కస్టమర్ ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేశాడు. డెలివరీ కంపెనీ ద్వారా చైతన్య ఫుడ్ కోర్టులో చికెన్ బిర్యానీ తెప్పించుకున్నాడు. అయితే వచ్చిన ఆర్డర్ రుచి చూడగా.. చికెన్ సరిగా ఉడకలేదు. దీంతో వెంటనే ట్విట్టర్‌లో ఎక్స్‌లో ఫిర్యాదు చేశాడు. అధికారులు ఫుడ్ కోర్టులో తనిఖీలు చేపట్టారు. అపరిశుభ్రత ప్రదేశాల్లో వంటకాలు వండి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఫుడ్ కోర్టు యజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడో రోజుల్లో వివరణ ఇవ్వాల్సి ఉంటుందని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇక బర్డ్ ఫ్లూ భయంతో ప్రజలు చికెన్ వంటకాలు తినేందుకు జంకుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షల సంఖ్యల్లో కోళ్లు చనిపోతుండటంతో చికెన్ విక్రయాలపై ఆ ప్రభావం పడింది. కస్టమర్లు లేక చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి. పౌల్ట్రీ రైతులు భారీ నష్టాల్లో కూరుకుపోతున్నారు. సరైన టెంపరేచర్‌లో చికెన్ ఉడికిస్తే.. ఎలాంటి ప్రమాదం లేదని చెబుతున్నా.. ప్రజలు భయంతో చికెన్‌కు దూరంగా ఉంటున్నారు. దీంతో హైదరాబాద్ ఉప్పల్‌లో వెంకోబ్ చికెన్ షాప్ వారి ఆధ్వర్యంలో ఉచిత చికెన్ మేళ నిర్వహించారు. బర్డ్ ఫ్లూ రూమర్స్‌తో చికెన్ వినియోగంపై అవగాహన కోసం ఉప్పల్ చిలకనగర్‌లో ఈ ఉచిత చికెన్ మేళా నిర్వహించారు. ఇందులో దాదాపు 2500 కేజీల చికెన్ ఫ్రై, 2500 గుడ్లు ఉచితంగా పంచిపెచ్చారు. చికెన్ తినటం వల్ల ఎలాంటి రోగాలు రావని.. దానివల్ల ప్రజలకు ఎలాంటి అపాయం జరగదని చెప్పారు. అన్ని బ్రాంచీల్లో ఉచితంగా వారం రోజుల పాటు పంపిణీ చేస్తామని నిర్వాహకులు వెల్లడించారు.




## హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్..

ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించని ఇండ్లు, వ్యాపార సముదాయాల యజమానులకు జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పెండింగ్ బకాయులు పూర్తిగా చెల్లించాలన్నారు. లేదంటే ప్రాపర్టీస్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే 100కు పైగా భవనాలు సీజ్ చేశామని.. దాదాపు 6 లక్షల మందికి నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు చెప్పారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

హైదరాబాద్ నగరవాసులకు జీహెచ్ఎంసీ అలర్ట్ జారీ చేసింది. ప్రాపర్టీస్ ట్యాక్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిసైడ్ అయింది. ఈ ఫైనాన్షియల్ ఇయర్ ముగుస్తుండటంతో.. మార్చి నెలాఖరు నాటికి మరో రూ.600 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవడమే టార్గెట్‌గా కఠిన చర్యలకు రెడీ అయింది. ట్యాక్స్ చెల్లించని ప్రైవేటు హాస్పిటల్స్, విద్యా సంస్థలు, రెస్టారెంట్లు, హోటళ్లు, ఇతరత్రా వ్యాపార సముదాయాలకు తాళం వేయాలని నిర్ణయించారు. గత వారం రోజుల వ్యవధిలో 100 భవనాలను సీజ్ చేశారు.

జీహెచ్ఎంసీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలు రూ.5 లక్షలకు మించి ఉన్న భవనాలు




నగరంలో 4 వేలకుపైగా ఉన్నాయి. అత్యధికంగా జూబ్లీహిల్స్ సర్కిల్‌లో 700 వరకు నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించారు. ఆ తర్వాత ఖైరతాబాద్‌లో 650 నిర్మాణాలు, గోషామహల్‌లో 550 నిర్మాణాలు, బేగంపేటలో 280, సరూర్‌నగర్‌లో 180, అంబర్‌పేట్‌లో 140 నిర్మాణాలు, మెహిదీపట్నంలో 150 వరకు నిర్మాణాలున్నాయి. వాటి నుంచి రూ.4 వేల కోట్ల వరకు పన్ను వసూలు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ట్యాక్స్ వసూళ్లపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం శేరిలింగంపల్లి జోన్ నుంచి ఆశించిన స్థాయిలో వసూళ్లు లేవని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.

మల్టీ లెవల్ బిల్డింగులు, అనేక వ్యాపార సంస్థలున్న హైటెక్‌సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, చందానగర్, మియాపూర్, కొండాపూర్ ప్రాంతాల్లో బకాయిదారులను సంప్రదించి పన్ను వసూలుపై దృష్టి పెట్టారు. ఇప్పటికే ఇప్పటికే 6 లక్షల మంది యజమానులకు నోటీసులు జారీ చేసేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమైంది. ట్రేడ్ లైసెన్సులు తీసుకోని వారికి, గతంలోని లైసెన్సులు పునరుద్ధరించుకోని వారిని మరో లక్షన్నర మందిని గుర్తించి వారికి కూడా నోటీసులు జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న పన్నులు చెల్లించాలని లేదంటే బిల్డింగులు సీజ్ చేస్తామని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇక నుంచి పన్ను వసూళ్లపై కఠినంగా వ్యవహరిస్తామని.. ఎంతటివారైనా పన్నులు చెల్లించకపోతే తాళాలు పడాల్సిందేనని చెబుతున్నారు. కాబట్టి ఇంకా ఎవరైనా ట్యాక్స్ కట్టని వారు ఉంటే వెంటనే వాటిని క్లియర్ చేయాలని సూచిస్తున్నారు.




## మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంటలోని టన్నెల్ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. టన్నెల్‌లో చిక్కుకున్న 8 మంది కార్మికులను ప్రాణాలతో రక్షించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. టన్నెల్‌లో ఒకవైపు నుంచి నీరు లీక్ అయ్యి మట్టి కుంగిందని.. టీబీఎం ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టి కొందరు కార్మికులను బయటకు పంపించారన్నారు. కార్మికులను కాపాడేందుకు %చీణ=ఖీ%, ఆర్మీ నిపుణుల సలహాలు తీసుకుంటున్నామన్నారు.

కుప్పకూలిన విషయం తెలిసిందే. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద ఇవాళ ఉదయం ప్రమాదం చోటు చేసుకుంది. టన్నెల్ 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రమాద సమయంలో టన్నెల్‌లో 50 మంది కార్మికులు పని చేస్తుండగా.. వారిలో 42 మంది బయటకు వచ్చారు. మరో 8 మంది కార్మికులు లోపలే చిక్కుకుపోయారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రమాద స్థలిని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సందర్శించారు. అక్కడి పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేసారు. కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ నిపుణుల సహాయం తీసుకుంటామన్నారు.

'ఉదయం 8.30 గంటలకు పనులు ప్రారంభం అవగానే ఒక సైడ్ నుండి నీళ్లు టన్నెల్‌లోకి ప్రవేశించటం మొదలైంది. మొత్తం 50 మందిలో 42 మంది సురక్షితంగా బయటకు వచ్చారు. మిగతా 8 మందిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. టన్నెల్‌లో చిక్కుపోయిన వారు ఉత్తర్‌ప్రదేశ్, ఝార?ండ్ వాసులు. వారిలో ఒక ప్రాజెక్టు ఇంజినీరు, ఫీల్డ్ ఇంజినీరు, నలుగురు కార్మికులు, జమ్మూకశ్మీర్, పంజాబ్‌కు చెందిన ఇద్దరు బోరింగ్ మిషన్ ఆపరేటర్లు ఉన్నారు. చీకటిగా ఉండటంతో లోపల చిక్కుకుపోయినవారి వెదుకులాట ఇబ్బందిగా మారింది. నీళ్లు టన్నెల్‌లో నిండిపోవడం వల్ల మట్టి కలిసిపోయి మొత్తం బురద మయంగా మారినట్లు తెలుస్తోంది.

ఘటనకు కొన్ని క్షణాలకు ముందు పెద్ద శబ్దం వచ్చినట్లు మిగతా కార్మికులు చెప్పారు. బోల్ట్స్ ఊడిపోవడంతో సిమెంట్ సెగ్మెంట్స్ కిందపడిపోయాయి. ఈ ఘటనతో విద్యుత్ వైర్లు కూడా తెగిపోయి మొత్తం చీకటి అలుముకుంది. ఉత్తరాఖండ్‌లో ఆ మధ్య ఇలాంటి ఘటన జరిగినపుడు ఎలా అందులో చిక్కుకున్న కార్మికులను బయటికి తెచ్చారో తెలుసుకుంటున్నాం. నిపుణులతో మాట్లాడుతున్నాం. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ , నిపుణుల సహాయం తీసుకుంటాం. టన్నెల్‌లో చిక్కుకున్న వారికి వెంటిలేషన్ ఇబ్బంది లేదు. 14 కిలోమీటర్ల లోపల ఇరుక్కు పోవడంతో వారిని బయటకు తీసుకురావడం సవాల్‌గా మారింది. రెస్క్యూ బృందాలు ఈ రాత్రికి ఘటనా స్థలికి చేరుకుంటాయి.' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా..



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. వారిద్దరూ కేఆర్ బ్రదర్స్ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ ఏటీఎంలా మారిందని.. ఆ రెండు పార్టీలు ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిజమైన పోరాటం చేస్తున్నది బీజేపీ మాత్రమేనని చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలిచారని.. వీరిద్దరూ ఆర్ఎస్ బ్రదర్సేనంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. కాంగ్రెస్‌పై పోరాడుతున్న చరిత్ర బీజేపీ పార్టీదేనని.. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. పనీపాట లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి లోపాయికారీగా సపోర్ట్ చేస్తున్నది బీఆర్ఎస్ పార్టీనేనని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేసు స్కాంలో కచ్చితమైన ఆధారాలున్నా అందుకే అరెస్టు చేయటం లేదన్నారు. (కేటీఆర్, రేవంత్ రెడ్డి) మీరే. నీ దొంగ నాటకాలు బంద్ చేయ్. ఇంకా నీ అహంకారం పోలే. పర్సనల్‌గా పోవద్దని నేను ఆగుతున్నా. సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా. నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నువ్వు. నేను సామాన్య కార్యకర్తను. కింది స్థాయి నుండి ఉద్యమాలు చేసి లాఠీదెబ్బలు తిని జైళ్లకు పోయి ఈ స్థాయికి వచ్చిన సామాన్య కార్యకర్తను.

నువ్వు అవినీతి పరుడివే. రేవంత్ రెడ్డి అవినీతి పరులే. కాంగ్రెస్‌పై కొట్లాడేది బీజేపీయే. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారు. మీరు చేసిన అవినీతికి అరెస్ట్ కాకుండా ఉండేందుకు కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వద్దకు పోయి డబ్బులు ఇచ్చి వస్తున్నడు. కాంగ్రెస్ పార్టీకి మీ పార్టీ ఏటీఎంలా మారింది. నువ్వు ఇంకోసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. పైసలిచ్చి బీరు, బిర్యానీలతో సభలు పెట్టి పార్టీ నడిపే చరిత్ర బీజేపీది కాదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నాం. డేట్, టైం, వేదిక ఫిక్స్ చేయమని కోరుతున్నా. మా పార్టీ అధ్యక్షులు ఎవరి పేరును ప్రతిపాదిస్తే... వారు సీఎంతో చర్చకు సిద్ధం. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనపై.. 10 ఏళ్ల కేసీఆర్ పాలనపై, మోదీ పాలనపై ఎవరేం చేశారో ? గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా లెక్కలతో వివరించేందుకు సిద్ధంగా ఉన్నాం. అంతేకాదు 6 గ్యారంటీలతో కాంగ్రెస్ చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, 15 శాతం కమీషన్ వివరాలపైనా బహిరంగ చర్చకు సిద్ధం. సీఎంకు దమ్ముంటే చర్చ జరపాలి.' అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఆదాయం ఎన్ని వేల కోట్లో తెలుసా?



ఈ ఏడాది జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్ తర్వాత దిగ్గజ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ స్టాక్స్ ఎంతలా పతనమయ్యాయో తెలిసిందే. ఆయా కంపెనీల లాభం, ఆదాయం కూడా పడిపోయాయి. ఇప్పుడిప్పుడే గాడిలో పడుతుండగా.. తాజాగా అదానీ గ్రూప్‌కు చెందిన ఒక కంపెనీ లాభం ఏకంగా 150 శాతం పెరిగింది. దిగ్గజ వ్యాపారవేత్త, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ కంపెనీలు మళ్లీ లాభాల బాట పడుతున్నాయి. ఈ సంవత్సరం జనవరిలో అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్.. అదానీ గ్రూప్‌పై సంచలన రిపోర్ట్ వదిలిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్.. స్టాక్ మార్కెట్లలో అవకతవకలకు పాల్పడుతోందని.. షేర్ల ధరల్ని కృత్రిమంగా పెంచుతోందని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. ఆ దెబ్బకు అదానీ గ్రూప్ షేర్లు కకావికలమయ్యాయి. సగానికిపైగా షేర్లు పడిపోయాయి. ఆయన వ్యక్తిగత సంపద కూడా లక్షల కోట్ల మేర ఆవిరైంది. ఆ తర్వాత అదానీ గ్రూప్ కంపెనీల త్రైమాసిక ఫలితాలు కూడా అంతంతమాత్రంగానే నమోదయ్యాయి. కానీ ఇప్పుడు తిరిగి లాభాల బాట పడుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికంలో మంచి ఫలితాలు వస్తున్నాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ఏకీకృత నికర లాభంలో ఏకంగా 149 శాతం పెరిగి రూ. 371 కోట్లకు చేరింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో లాభం రూ. 149 కోట్లుగానే ఉండేది. సేల్స్ పెరగడమే దీనికి కారణంగా విశ్లేషిస్తున్నారు. అదానీకి చెందిన ఈ రెనివబుల్ పవర్ సంస్థ మొత్తం ఆదాయం 54 శాతం మేర పెరిగి రూ. 2589 కోట్లకు చేరింది. ఏడాది కిందట ఇది రూ. 1107 కోట్లుగా ఉంది. ఇక అదానీ గ్రీన్ ఎనర్జీ మొత్తం ఖర్చులు 43 శాతం పెరిగి రూ. 2160 కోట్లుగా నమోదైంది. అంతకుముందు చూస్తే ఇది రూ. 1514 కోట్లుగా ఉంది. తమ బృందం నిరంతర కృషి ఫలితంగానే అదానీ గ్రీన్ ఎనర్జీ మెరుగైన ప్రదర్శన చేసిందని చెప్పారు ఈ సంస్థ సీఈఓ అమిత్ సింగ్. ఈ క్రమంలోనే మరో అరుదైన మైలురాయిని చేరుకునేందుకు శ్రమిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్‌ను గుజరాత్‌లోని ఖావ్డాలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇక సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో మొత్తం ఎనర్జీ సేల్స్ 87 శాతం పుంజుకొని 5737 మిలియన్ యూనిట్లకు చేరింది. సోలార్ ఎనర్జీ సేల్స్ 11 శాతం పెరిగి 2576 మిలియన్ యూనిట్లకు పెరిగింది.

# భారీగా పెరిగిన వడ్డీ రేట్లు..



బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇటీవలి కాలంలో మంచి రిటర్న్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఆర్‌బీఐ రెపో రేట్లను పెంచుతున్న కొద్దీ.. బ్యాంకులు పై ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. ఇప్పుడు ఒక బ్యాంక్ ఒక్కసారిగా డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచింది. అక్టోబర్ 28 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. రూ. 2 కోట్లకు లోబడిన బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం చూస్తే.. ఈ నిర్ణయం అక్టోబర్ 28నే అమల్లోకి వచ్చింది. ఇప్పుడు పెంచిన వడ్డీ రేట్ల ప్రకారం.. 7 రోజుల నుంచి 10 సంవత్సరాల టెన్యూర్లపై ఇది సాధారణ ప్రజలకు 3 శాతం నుంచి గరిష్ఠంగా 8.61 శాతం వడ్డీ ఆఫర్ చేస్తుండగా.. ఇదే సీనియర్ సిటిజెన్లకు 3.60 శాతం నుంచి అత్యధికంగా 9.21 శాతం ఇస్తోంది. ఇక్కడే సాధారణ ప్రజలతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు అదనంగా 60 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ లభిస్తుండటం విశేషం. సీనియర్ సిటిజెన్లకు 9.21 శాతం, సాధారణ ప్రజలకు 8.61 శాతం ఎక్కువగా ఆఫర్ చేసే వడ్డీ ప్రస్తుతం 750 రోజుల టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై అందిస్తోంది ఫిన్‌కేర్ బ్యాంకు. ఈ మేరకు బ్యాంక్ తన ట్విట్టర్ హ్యాండిల్‌లో కూడా పేర్కొంది. ఈ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను ఆన్‌లైన్‌లో ఎలా తెరవాలో ఒక లింక్ కూడా ఇచ్చింది. సవరించిన తర్వాత.. ఇప్పుడు బ్యాంక్ 7-14 రోజుల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 3 శాతం వడ్డీ అందిస్తోంది. 15 రోజుల నుంచి 30 రోజుల టెన్యూర్డ్ డిపాజిట్లపై ఈ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4.50 శాతం వడ్డీ ఇస్తోంది. 31-45 రోజుల వ్యవధి డిపాజిట్లపై 5.25 శాతం, ఇదే 46 రోజుల నుంచి 90 రోజుల టెన్యూర్డ్ డిపాజిట్లపై ఇప్పుడు 5.76 శాతం వడ్డీ ఇస్తోంది. 500 రోజుల టెన్యూర్ ఉండే డిపాజిట్లపై 8.21 శాతం వడ్డీ అందిస్తుండటం విశేషం. 7 రోజుల నుంచి 84 నెలల వ్యవధి ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇప్పుడు ఫిన్‌కేర్ బ్యాంకు.. అత్యధిక మొత్తంలో వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇది 3.60 శాతం నుంచి గరిష్ఠంగా 9.21 శాతం వరకు వస్తోంది. ఇక ఇప్పుడు కొత్త విషయం ఏంటంటే.. ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు విలీనం కానున్నాయి. దీనికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం కూడా లభించింది.

# ఇన్వెస్టర్లూ బీ రెడీ..

ఈ వారం ప్రాథమిక మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు 7 కంపెనీలు తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) కు రానున్నాయి. ఇందులో ప్రధాన విభాగంతో పాటు చిన్న, మధ్య స్థాయి కంపెనీ విభాగానికి చెందినవి ఉన్నాయి. అందులో సెల్లో వరల్డ్ రూ.1900 కోట్లు సమీకరించనుంది.

స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లూ బీ రెడీ. ఈ వారం ప్రాథమిక మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు 7 కంపెనీలు ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రానున్నాయి. ఇందులో ప్రధాన విభాగంతో పాటు ఎస్ఎంఈ విభాగానికి చెందినవి ఉన్నాయి. ఒక షేరు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు కానుంది. మార్కెట్లో ఒడుదొడుకులున్నా గత వారం బ్లూ జెట్ హెల్త్ కేర్ ఐపీఓకు మంచి స్పందన లభించింది. రాబోయే నెలల్లోనే ఇదే జోరు కొనసాగనుందేనే అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే నడుస్తున్న పారగాన్ ఫైన్ అండ్ స్పెషాలిటీ కెమికల్స్ ఐపీఓ నేడు అక్టోబర్ 30న ముగియనుంది. శాంతలా ఎఫ్ఎంసీజీ ప్రోడక్ట్స్, కేకే షా హాస్పిటల్స్ ఐపీఓలు 31న మైత్రేయ మెడికేర్ ఐపీఓ నవంబర్ 1న ముగియనున్నాయి. ఈ వారం వచ్చే 7 ప్రధాన ఐపీఓలు ఓసారి పరిశీలిద్దాం.

సెల్లో వరల్డ్.. స్టేషనరీ ఉత్పత్తుల సంస్థ సెల్లో వరల్డ్ ఐపీఓ సోమవారం అక్టోబంర్ 30న ప్రారంభమైంది. నవంబర్ 1న ముగియనుంది. ధరల శ్రేణి రూ.617 నుంచి రూ. 648 గా నిర్ణయించారు. ఇష్యూకు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ. 567 కోట్లు సమీకరించనుంది. ఐపీఓ ద్వారా కంపెనీ మొత్తంగా రూ.1900 కోట్లు సమీకరించనుంది. హొనాసా కన్స్యూమర్.. మామాఎర్త్, డెర్మా బ్రాండ్లపై ఉత్పత్తులు విక్రయించే హొనాసా కన్స్యూమర్ ఐపీఓ ఈనెల 31న ప్రారంభం కానుంది. నవంబర్ 2న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.308 నుంచి రూ. 324గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ. 1701 కోట్లు సమీకరించనుంది. వీటితో పాటు ఎస్ఎంఈ విభాగంలో ట్రాన్స్ స్టీల్ సీటింగ్ ఐపీ ధరల శ్రేణి రూ. 67 నుంచి రూ.70 మధ్య ఉండగా.. వృందావన్ ప్లాంటేషన్ ఐపీఓ ధరల శ్రేణి రూ. 108గా నిర్ణయించారు. ఈ ఐపీఓలు సోమవారం అక్టోబర్ 30న



ప్రారంభమై నవంబర్ 1న ముగియనున్నాయి. మిష్ డిజైన్స్ ఒక్కో షేరు రూ.122గా నిర్ణయిం చగా.. ఈ ఐపీఓ అక్టోబర్ 31న మొదలై 2వ తేదీన ముగుస్తుంది. ఎస్ఈఆర్ టెలివెంచర్ ఐపీఓ ధరల శ్రేణి రూ.52 నుంచి రూ. 55 మధ్య ఉండగా.. ఇది నవంబర్ 1న మొద లై 3వ తేదీన ముగుస్తుంది. ఆ తర్వాత బాబా ఫుడ్ ప్రాసెసింగ్ ఐపీ ఇది నవం బర్ 3న ప్రారంభమై నవంబర్ 7న ముగుస్తుంది. రాజ్ గార్ క్యాస్టర్ డెరివేటివ్స్ షేరు, ఎన్ ఎస్ఈ, ఎస్ఎంఈ ప్లాట్ ఫామ్స్ పై ఈనెల 31న నమోదు కానుంది.

# ఈ అకౌంట్లు ఆన్‌లైన్‌లో ఎలా ఓపెన్ చేయాలంటే?



కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల పొదుపు పథకాలను ఆఫర్ చేస్తోంది. వీటిల్లో చాలా వరకు పోస్టాఫీస్‌లో తెరిచేందుకు అనువుగా కూడా ఉంటాయి. ఇప్పుడు పోస్టల్ డిపార్ట్‌మెంట్.. వీటిల్లో మంత్లీ ఇన్‌కం స్కీమ్, సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్, మహిళా సమ్మాన్ పథకాల్ని ఆన్‌లైన్‌లో తెరిచేందుకు అవకాశం కల్పించింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ (పోస్టల్ విభాగం) ఇటీవల పలు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఒక కొత్త సదుపాయం అందుబాటులోకి తీసుకొచ్చింది. మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్, సీనియర్ సిటిజెన్స్ స్కీమ్, పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కం పథకం వంటి వాటిని ఆన్‌లైన్‌లో కూడా తెరిచేందుకు అవకాశం తీసుకొచ్చింది. వీటిని ఇప్పుడు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఫెసిలిటీ ద్వారా ఆన్‌లైన్‌లో ఓపెన్ చేయొచ్చని ప్రకటించింది. 2023, అక్టోబర్ 20 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఆఫ్ పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ కస్టమర్స్ దాంట్లో జనరల్ సర్వీసెస్ ట్యాబ్‌ను క్లిక్ చేయడం ద్వారా.. స్కీమ్స్‌లో అకౌంట్లు తెరవొచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు అక్టోబర్ 26న ఒక ప్రకటన విడుదల చేసింది. త్వరలో ఆన్‌లైన్‌లో ఈ పథకాల్ని క్లోజ్ చేసే సదుపాయం కూడా అందుబాటులోకి రానున్నట్లు స్పష్టం చేసింది. ఈ స్కీమ్స్‌ను ఆన్‌లైన్‌లో ఎలా ఓపెన్ చేయాలో తెలుసుకుందాం. మొదటగా జనరల్ సర్వీసెస్ ట్యాబ్‌పై క్లిక్ చేయాలి. తర్వాత సర్వీస్ రిక్వెస్ట్స్‌పై క్లిక్ చేయాల్సి ఉంటుంది.అక్కడ న్యూ రిక్వెస్ట్స్‌ను సెలక్ట్ చేసుకొని.. బటన్‌పై నొక్కాలి. లేదా స్కీమ్ ఏదైతే అది ఎంచుకోవాలి. తర్వాతి స్టెప్‌లో మీరు డిపాజిట్ చేసే నగదు మొత్తాన్ని ఎంటర్ చేయాలి. ఇది స్కీం నియమ నిబంధనలకు లోబడి ఉండాలి. తర్వాత డెబిట్ అకౌంట్‌ను యాడ్ చేయాలి. ఇది పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్‌కు లింక్ అయి ఉండాలి. అవసరమైతే ట్రాన్సాక్షన్స్ రిమార్క్స్ ఎంటర్ చేయాలి. తర్వాత టర్మ్స్ అండ్ కండీషన్స్ చెక్ బాక్స్ టిక్ చేసి.. క్లిక్ హియర్‌పై క్లిక్ చేయాలి. తర్వాత సబ్మిట్ ఆన్‌లైన్‌పై నొక్కాలి. తర్వాత ట్రాన్సాక్షన్ పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలి. తర్వాత సబ్మిట్ బటన్ నొక్కాలి. అన్నీ సరిగ్గా ఉంటే అకౌంట్ ఓపెన్ అవుతుంది. డౌన్‌లోన్ రిసిప్ట్‌ను చూడొచ్చు. డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక ఇంటర్నెట్ బ్యాంకింగ్ యూజర్లు.. పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్, సుకన్య సమృద్ధి యోజన మినహాయించి అన్ని పథకాల్ని ఓపెన్ చేసేందుకు అవకాశం ఉంది.

# వేటు పడేది ఎవరిపై..?

బంగ్లాదేశ్‌తో మ్యాచ్ ఆడుతూ గాయపడి, జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్య.. సెమీఫైనల్ నాటికి తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. హార్దిక్ రావడం హ్యాపీనే. కానీ అతడొస్తే.. ఎవర్ని తప్పిస్తారనే అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. పాండ్య దూరం అయ్యాక శార్దూల్‌ను సైతం పక్కనబెట్టి షమీ, సూర్యకు జట్టులో చోటు కల్పించారు. షమీ సత్తా చాటడంతో అతణ్ని పక్కనబెట్టే సాహసం చేయలేరు. దీంతో సూర్యను తప్పిస్తారా లేదా అయ్యర్‌ను తప్పిస్తారా లేదంటే ఇద్దర్నీనా అనేది చూడాలి. టీమిండియాకు గుడ్ న్యూస్.. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య బెంగళూరు ఎన్సీఏలో నెట్ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో హార్దిక్ ఎడమ కాలి మడమకు గాయం కావడంతో.. ఓవర్ మధ్యలోనే మైదానాన్ని వీడాల్సి వచ్చింది. హార్దిక్ ఒక మ్యాచ్‌కు మాత్రమే దూరం అవుతాడని మొదట ప్రచారం జరిగింది. తర్వాత మూడు మ్యాచ్‌లకు దూరం అవుతాడనే వార్తలొచ్చాయి. ఇప్పుడు హార్దిక్ ప్రాక్టీస్ మొదలుపెట్టినా.. అతణ్ని తిరిగి ఆడించే విషయంలో తొందరపడొద్దని బీసీసీఐ భావిస్తోంది. దీంతో వరల్డ్ కప్ సెమీఫైనల్ నాటికి అతడు జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. హార్దిక్ పాండ్య రీఎంట్రీతో జట్టుకు సమతూకం రానుంది. 5-6 ఓవర్లు బౌలింగ్ చేయగలగడంతోపాటు.. బ్యాటర్‌గా, ఫీల్డర్‌గా పాండ్య సేవలు జట్టుకు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఆరో బౌలింగ్ ఆప్షన్ అందుబాటులోకి రావడంతోపాటు.. బ్యాటింగ్‌లోనూ లోతు పెరుగుతుంది. అయితే ఎవర్ని పక్కనబెట్టాలనే తలనొప్పి కూడా ఉండనుంది. హార్దిక్ గాయపడిన తర్వాత భారత జట్టులో రెండు మార్పులు చోటు చేసుకున్నాయి. హార్దిక్ స్థానంలో సూర్య జట్టులోకి రాగా.. శార్దూల్ ఠాకూర్ స్థానంలో మహ్మద్ షమీని ఆడించారు. షమీ జట్టులోకి వస్తూనే.. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసి సత్తా చాటాడు. ఇంగ్లాండ్‌పై 4 వికెట్లతో చెలరేగాడు. ఇక సూర్య విషయానికి వస్తే.. తొలిసారి వన్డే వరల్డ్ కప్ ఆడుతోన్న మిస్టర్ 360.. కివీస్‌తో మ్యాచ్‌లో కీలక సమయంలో రనౌట్‌గా వెనుదిరిగి నిరాశపరిచాడు. కానీ ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో 49 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు.

దీంతో హార్దిక్ జట్టులోకి వచ్చినా.. షమీని ఆడించాలని, సూర్యకు సైతం అవకాశం ఇవ్వాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. షమీ కోసం సిరాజ్‌ను బెంచ్‌కు పరిమితం చేస్తే.. జట్టులో ఇద్దరు పేసర్లు మాత్రమే ఉంటారు. అప్పుడు హార్దిక్ సైతం పూర్తి కోటా బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే సూర్యకు వన్డేల్లో నిలదొక్కుకోవడానికి చాలా సమయం పట్టింది. వన్డేల్లో లోయర్ మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేయడం అతడి బ్యాటింగ్ శైలికి నప్పుతోంది. సూర్య టీ20ల్లో నాలుగో స్థానంలోనే బ్యాటింగ్‌కు దిగుతాడు. కానీ టీ20ల్లో నాలుగో స్థానంలో సూర్య ఆడేందుకు కొద్ది ఓవర్లే ఉంటాయి. దీంతో తనదైన శైలిలో 7-8 ఓవర్లు ఆడితే సరిపోతుంది. కానీ వన్డేల్లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగే ఆటగాడు యాంకర్ రోల్ పోషించాల్సి ఉంటుంది. చాలా సందర్భాల్లో 20వ ఓవర్లలోపే బ్యాటింగ్‌కు రావాల్సి ఉంటుంది. అలాంటప్పుడు సూర్య నాలుగో స్థానంలో కుదురుకోగలడా అనేది చూడాలి.

ఒకవేళ హార్దిక్ వచ్చినా సూర్యను ఆడించాలని అనుకుంటే.. భారత్ మిగతా మ్యాచ్‌ల్లో సూర్యను నాలుగో స్థానంలో ఆడించి చూడాలి. లేదంటే హార్దిక్ జట్టులోకి వచ్చాక సూర్యను తప్పించాలి. అయ్యర్‌కు మరిన్ని అవకాశాలు ఇచ్చి, అప్పటికీ రాణించలేకపోతే అతడి బదులు ఇషాన్ కిషన్‌ను ఆడించాల్సి ఉంటుంది. అప్పుడు జట్టులో ఇద్దరు లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్లు ఉంటారు. సూర్యను కదిలించకుండా శ్రేయస్‌ను తప్పించి, హార్దిక్‌ను నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు పంపించడం అనేది మరో ప్రత్యామ్నాయం. మరి టీమిండియా మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో చూడాలి.



**ఆరో బౌలింగ్ ఆప్షన్ కూడా ఉండదు. కాబట్టి సూర్య స్థానంలోనే హార్దిక్‌ను బరిలోకి దిగాల్సి ఉంటుంది. మరోవైపు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తోన్న శ్రేయస్ అయ్యర్ అంచనాలను అందుకోలేక పోతున్నాడు. దీంతో అయ్యర్ బదులు సూర్యను లేదంటే ఇషాన్ కిషన్‌ను ఆడించాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఇషాన్ నాలుగో స్థానంలో సెట్ కాగలడు కానీ.. సూర్య సెట్ అవుతాడా లేదా అనే అనుమానాలున్నాయి.**



# అతన్ని అడ్డుకునే దారిదే..

2023 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా స్పీడ్ గన్ జస్ప్రీత్ బుమ్రా.. మంచి జోరు మీదున్నాడు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే వికెట్లు తీస్తూ టీమిండియా విజయాల్లో కీలకంగా మారాడు. ముఖ్యంగా ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్ చేసిన విధానం.. క్రికెట్ ఫ్యాన్స్‌తో విజిల్స్ కొట్టించింది. ఈ నేపథ్యంలోనే బుమ్రా బౌలింగ్ చేసిన తీరుపై పాకిస్థాన్ దిగ్గజం వసీం అక్రమ్ ప్రశంసలు కురిపించాడు. ఇదే సమయంలో అతన్ని అడ్డుకోవాలంటే ఇదొక్కటే దారని ఓ సలహా కూడా ఇచ్చాడు. స్వదేశంలో జరుగుతున్న వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా పేసుగుర్రం జస్ప్రీత్ బుమ్రా దుమ్మురేపుతు న్నాడు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే వికెట్లు తీస్తూ ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. ఆడిన ఆరు మ్యాచ్‌లలో 14 వికెట్లు పడగొట్టిన బుమ్రా.. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మూడో స్థానంలో కొనసాగుతున్నా డు. ఈ టోర్నీలో బుమ్రా ఇన్ స్వింగ్ డెలివరీలకు బ్యాటర్ల వద్ద సమాధానం లేకుండాపోతోంది. ఇక ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అయితే బుమ్రా ప్రదర్శన నెక్స్ట్ లెవల్ అని చెప్పొచ్చు. 230 పరుగుల లక్ష్యఛేదనలో ఓ సమయంలోఐదు ఓవర్లలోనే ఇంగ్లండ్ 30 పరుగులు సాధించింది. ఓపెనర్లు ఇద్దరూ మంచి జోరుమీదున్నారు. ఈ సమయంలో వరుసగా రెండు వికెట్లు తీసిన బుమ్రా.. ఇంగ్లీష్ బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టాడు.తొలుత డేవిడ్ మలన్‌ను క్లీన్‌బౌల్డ్ చేసిన బుమ్రా.. ఆ తర్వాతి బంతికే జో రూట్‌ను ఎల్బీడబ్ల్యూ రూపంలో పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత మహ్మద్ షమీ రెచ్చిపోవటంతో ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. ఇంగ్లండ్ 129 పరుగులకే కుప్పకూలటంతో టీమిండియా 100 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఇండియా బౌలర్ల మీద విదేశీ ఆటగాళ్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక ఇంగ్లండ్?తో బుమ్రా ప్రదర్శనను పాకిస్థాన్ లెజెండరీ క్రికెటర్ వసీం అక్రమ్ ఆకాశానికి ఎత్తేశాడు. కొత్త బంతితో స్వింగ్ రాబట్టే విషయంలో తనకన్నా బుమ్రా చాలా మెరుగ్గా కనిపిస్తున్నాడని వసీమ్ అక్రమ్ ఓ క్రీడా ఛానెల్‌తో మాట్లాడుతూ వెల్లడించాడు. బుమ్రా తనకంటే మెరుగ్గా బౌలింగ్ చేస్తున్నాడని కితాబిచ్చాడు. ప్రస్తుత ప్రపంచ క్రికెట్లో అత్యుత్తమ బౌలర్ ఎవరంటే అది కచ్చితంగా బుమ్రానే అంటూ.. టీమిండియా పేసుగుర్రాన్ని అక్రమ్ ప్రశంసించాడు. మరోవైపు బుమ్రాను అడ్డుకోవలంటే ఒకటే మార్గం ఉందంటున్నాడు వసీం అక్రమ్.ఈ టోర్నీలో బ్యాటర్ల మీద విరుచుకుపడుతున్న బుమ్రాకు కళ్లెం వేయాలంటే అదొక్కటే పరిష్కారమని చెప్తున్నాడు. బుమ్రాను అడ్డుకోవాలంటే అతని షూలు దొంగతనం చేయడం తప్ప వేరే మార్గం లేదని సలహా ఇస్తున్నాడు వసీం అక్రమ్. అక్రమ్ సరదాగా అన్నప్పటికీ ప్రస్తుతం బుమ్రా ఉన్న ఫామ్ చూస్తే ప్రత్యర్థులకు అది తప్ప వేరే గత్యంతరం లేదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా టీమిండియా తన తర్వాతి మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడనుంది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా నవంబర్ రెండో తేదీ ఈ మ్యాచ్ జరగనుంది. ఇందులోనూ గెలుపొంది టీమిండియా వరుసగా ఏడో విజయాన్ని అందుకోవాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. మ్యాచ్ కోసం ఇండియన్ క్రికెటర్లు ఇప్పటికే ముంబయి చేరుకున్నారు.

# డ్రెస్సింగ్ రూమ్‌లో ఏదో జరుగుతోంది..



టీమిండియా చేతిలో చిత్తుగా ఓడిన ఇంగ్లండ్ జట్టు మీద విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా నెటిజనం కూడా ఓ ఆట ఆడేసుకుంటున్నారు. మరోవైపు ఇంగ్లండ్ జట్టు మాజీలు సైతం డిఫెండింగ్ ఛాంపియన్ ఆటతీరును తప్పుబడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇంగ్లండ్‌కు 2019లో వన్డే ప్రపంచకప్ అందించిన ఇయాన్ మోర్గాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుత పరిస్థితిని చూస్తే ఇంగ్లండ్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఏదో జరుగుతోందంటూ మోర్గాన్ అనుమానం వ్యక్తం చేశాడు.

పాపం ఇంగ్లండ్.. ప్రపంచకప్‌లో దాని పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. అఫ్ఘానిస్తాన్, శ్రీలంక లాంటి చిన్న జట్లు సైతం డిఫెండింగ్ ఛాంపియన్‌ను ఓ ఆటాడేసుకున్నాయి. లక్నోలో ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో సైతం 230 పరుగులను ఛేజ్ చేయలేక 129 పరుగులకే బొక్కబోర్లాపడింది. దీంతో పాకిస్థాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి సైతం నేరుగా క్వాలిఫై అయ్యే అవకాశాలను ఇంగ్లండ్ సంక్లిష్టం చేసుకుంది. ప్రపంచకప్‌లో పాయింట్ల పట్టికలో టాప్7 స్థానాల్లో నిలిచే జట్లు.. ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధిస్తాయి. ఆతిథ్య హోదాలో పాకిస్థాన్ సైతం అర్హత పొందుతుంది. ఇక ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న ఇంగ్లండ్ పరిస్థితే అర్థం కావట్లేదు. మరోవైపు పేరుకు పెద్ద పెద్ద బ్యాటర్లున్న ఇంగ్లండ్.. స్వల్ప లక్ష్యాలను సైతం ఛేదించలేకపోతోంది. శ్రీలంకతో 156 పరుగులకు కుప్పకూలిన ఇంగ్లండ్ టీమ్.. ఇండియాతో మ్యాచ్‌కు వచ్చేసరికి మరింత దిగజారిపోయింది. భారత బౌలర్ల దెబ్బకు 129 పరుగులకే చాపచుట్టేసింది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ ఆటతీరుపై ఆ దేశ మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ మరో అడుగు ముందుకు వేసి.. ఇంగ్లండ్ జట్టులో ఏదో జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశాడు. ఓ క్రీడాఛానెల్‌తో మాట్లాడుతూ ఇయాన్ మోర్గాన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఇంగ్లండ్ టీమ్ నుంచి ఇలాంటి చెత్త ప్రదర్శన ఎప్పుడూ చూడలేదన్న మోర్గాన్.. ఇంగ్లండ్ డ్రెస్సింగ్‌రూమ్‌లో ఏదో జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశాడు. మరోవైపు ఇయాన్ మోర్గాన్ వ్యాఖ్యలను ఇంగ్లండ్ కోచ్‌తో పాటు ఆటగాళ్లు కూడా కొట్టిపారేస్తున్నారు. మోర్గాన్ అనుమానించినట్లు ఇంగ్లండ్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఏమీ జరగడం లేదని ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్ స్టోన్ స్పష్టం చేశాడు.“ ఇయాన్ మోర్గాన్ అంటే ఇంగ్లండ్ జట్టులో ఉన్న ప్లేయర్లందరికీ గౌరవం ఉంది. మా అందరికీ ఆయనంటే అభిమానం. గుండెల మీద చేయేసుకుని చెప్తున్నా. మోర్గాన్ అనుమానించినట్లు జట్టులో ఏమీ జరగడం లేదు”.. అంటూ ఇండియాతో మ్యాచ్ అనంతరం విలేకర్ల సమావేశంలో లివింగ్‌స్టోన్ చెప్పాడు. 2019లో ఇంగ్లండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన ఇయాన్ మోర్గాన్.. ఇంగ్లీష్ టీమ్ తొలిసారిగా ప్రపంచకప్ ముద్దాడటంలో కీలకపాత్ర పోషించాడు. మోర్గాన్ సారథ్యంలోనే న్యూజిలాండ్‌ను ఓడించిన ఇంగ్లండ్ 2019 వన్డే ప్రపంచకప్ కైవసం చేసుకుంది. అయితే 2023 ప్రపంచకప్ కోసం డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన ఇంగ్లండ్.. చెత్త ప్రదర్శన కనబరుస్తుండటం పట్ల మోర్గాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. టీమ్ ఆత్మవిశ్వాసం మీద దెబ్బతిందన్న మోర్గాన్.. జట్టులో ఏదో జరుగుతూ ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశాడు. అలాగే జట్టు ఎంపిక సైతం సరిగా లేదని విమర్శించాడు. మరోవైపు ఈ ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ మరో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. నవంబర్ నాలుగో తేదీన ఆస్ట్రేలియాతో, ఎనిమిదో తేదీన నెదర్లాండ్స్, 11వ తేదీన పాకిస్థాన్‌తో తలపడనుంది.

# అటుకులని అలా తింటూ.. ఇలా బరువు తగ్గండి..



అటుకులు.. చాలా మంది ఈజీగా చేసే స్నాక్స్‌లో అటుకులు కూడా ఒకటి. వీటితో పోహా, పాలల్లో కలిపి తినడం, దోశ, ఇడ్లీ పిండిల్లో కూడా వాడతారు. వీటిని తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఇవన్నీ మనకు తెలియకుండానే వీటిని ఇన్నిరోజులుగా తింటున్నాం. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఫైబర్ కంటెంట్, ఐరన్ కంటెంట్, పొటాషియం వంటి వివిధ రకాల పోషకాలు శరీరానికి శక్తిని. కొలెస్ట్రాల్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ చేస్తాయి.


ఇది ఇన్సులిన్ మోతాదు మెరుగైన వినియోగాన్ని కూడా నిర్ధారిస్తుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారాన్ని అనుసరించాలనుకునేవారికి అటుకులు బెస్ట్ ఆప్షన్.

కార్బోహైడ్రేట్స్ మన బాడీకి లభించే అత్యుత్తమ పోషకాల్లో ఒకటి. ఇది మన శరీర శక్తి స్థాయిలను పెంచుతుంది. మన శరీరాన్ని సైడ్ ఎఫెక్ట్స్‌కి దూరం చేస్తుంది. అటుకుల్లో ఎక్కువగా కార్బోహైడ్రేట్ కంటెంట్ ఉంటుంది. ఇది బాడీ వెయిట్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. ఇది బరువు నియంత్రణలో అలాగే ఆక్సీకరణ ఒత్తిడిని బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. ప్రాసెస్డ్ కార్బోహైడ్రేట్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తాయి. మంచి కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

ఉదయాన్నే అటుకులతో తయారైన పోహా, దద్యోజనం వంటి ఫుడ్స్ తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. దీని వల్ల బరువు కూడా కంట్రోల్ అవుతుంది.

అటుకులు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. ఈ అటుకులతో పండ్లు, కూరగాయలు, పెరుగు వంటివి కలిపి కూడా తీసుకోవచ్చు. అదే విధంగా , ఆరోగ్య నిపుణురాలు రిచా గంగాని ప్రకారం ఈ అటుకులు ఆరోగ్యానికి చాలా మంచిది. పోహా తిన్నప్పుడు త్వరగా జీర్ణమవ్వదు. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అదే విధంగా, దీనిని పోహాలా చేసుకుని తినొచ్చు. అందులో ఎక్కువగా కూరగాయలు, పల్లీలు, బఠానీలు వేయాలి. అప్పుడు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇక వీటితో పాటు పాలు, పెరుగు కలిపొచ్చు. వీటితో పాటు పండ్లు కలిపి తినొచ్చు. కాబట్టి తక్కువగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గుతారు. అదే విధంగా తక్కువ పరిమాణంలోనే తీసుకోవడం మంచిది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఈ 5 ఆహారాలు న్యాచురల్ స్కిన్‌కేర్‌గా పని చేస్తాయ్..!



సన్‌స్క్రీన్.. స్కిన్‌కేర్ కచ్చితంగా ఉండాల్సింది. వేసవికాలం, వర్షాకాలం.. ఏ సీజన్ అయినా సన్‌స్క్రీన్ కచ్చితంగా అప్లై చేసుకోవాలి. ముఖానికి ట్యాన్ పట్టకూడదన్నా, ఎండ ప్రభావానికి చర్మం పాడవకూడదన్నా... సన్‌స్క్రీన్‌లోషన్ రాసుకోవడం తప్పనిసరి. మనం సన్‌స్క్రీన్‌కు చాలా ఖర్చు చేస్తూ ఉంటాం. అయితే, మనం తీసుకునే ఆహారం కూడా సన్‌స్క్రీన్‌లా రక్షిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహారం పదార్థాలు.. విపరీతమైన వేడిని నివారించడంలో, మన చర్మాన్ని లోపల నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మన చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి డైట్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది? మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది? మనం తీసుకునే ఆహారం.. చర్మ సంరక్షణకు కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధిక నీటి కంటెంట్ ఉన్న ఆహారం మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలోని సోడియం, పొటాషియం, మాంగనీస్ కోల్పోయిన ద్రవం, పోషకాలను తిరిగి నింపడానికి తోడ్పడుతుంది. అధిక వాటర్ కంటెంట్ ఉన్న ఆహారాలు.. మన శరీరాన్ని హైడ్రేటింగ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. సూర్యుని రేడియేషన్ నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి, చర్మం టాన్ అవ్వకుండా కాపాడుతుంది, ఇది చర్మశుద్ధి, ఇతర అనారోగ్యాలను నివారిస్తుంది.









నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యూవీ కిరణాలను నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి. నిమ్మరసంలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీరాడికల్స్ కారణంగా.. చర్మ కణాలు దెబ్బతినకుండా రక్షిస్తుంది.

గ్రీన్ టీలో మెండుగా ఉండే రెసిపెరిట్రాల్ పదార్థం శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీంట్లోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, అమైనో యాసిడ్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు హానికారక బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడతాయి. శరీరంలోని మలినాలను బయటకు పంపిస్తుంది. అలర్జీలతో పోరాడుతుంది. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు.. సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

మజ్జిగలో పోషకాలు అధికంగా ఉంటాయి. మజ్జిగలో సోడియం, క్యాల్షియం మూలకాలు మెండుగా ఉంటాయి. వీటితోపాటు ప్రొటీన్లు, మినరల్స్ కూడా. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని, పోషకాలను అందిస్తాయి. మజ్జిగ శరీరంలో పేరుకుపోయిన మలినాలను బయటకు పంపించేస్తుంది. అలాగే జీవక్రియ రేటును పెంచి బరువు నియంత్రణకు తోడ్పడుతుంది. దీనిలోని పోషకాలు సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఇది ముడతలు, ఫైన్ లైన్లను నివారిస్తుంది.

టమాటాలోని లైకోపీన్, రేడియేషన్‌లను గ్రహిస్తుంది. సన్‌బర్న్ ప్రమాదాలను నివారిస్తుంది. టమాటాలోని యాంటీఆక్సి డెంట్లు.. సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

కొబ్బరి నీళ్లను సహజమైన మాయిశ్చరైజర్ అని పిలుస్తుంటారు, ఇది చర్మానికి పోషణ అందిస్తుంది. కొబ్బరి నీళ్ల రోజూ తాగితే చర్మం మృదువుగా, తేమగా ఉంచుతాయి. కొబ్బరి నీళ్లలోని పోషకాలు.. చర్మంలోని మలినాలను తొలగించి స్కిన్ టోన్‌ని మెరుగుపరుస్తుంది, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# ఫ్యాషన్‌గా కనిపించాలనుకుంటే...





ఫ్యాషన్ ప్రపంచంలో ఆడవారికి ప్రత్యేక స్థానం ఉంటుంది. వారి వయసు పెరిగినా కూడా చూడడానికి ఫ్యాషన్‌గా కనిపించాలని వారు ఎంచుకునే ప్రతి వస్తువును అందంగా యూనిక్‌గా ఉండాలని చూసుకుంటుంది.

మరీ ముఖ్యంగా యాక్సెసరీస్, బట్టల ఎంపిక విషయంలో కొన్ని టిప్స్ ఫాలో అవుతారు. ఇందులో మహిళలు ధరించే నగలు, హెయిర్ స్టైల్స్, హ్యాండ్ బ్యాగ్స్, బట్టలు, వాచెస్, హై హీల్స్ ఇలా ఎన్నో.. ఎన్నెన్నో ఉంటాయి. అయితే.. ఇలాంటి వాటిలో మరికొన్ని వస్తువులు కూడా మీరు ఫ్యాషన్‌గా కనిపించేందుకు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం.

గతంలో ఒడ్డాణాలు ఉండేవి. అవే కాస్త మోడ్రన్‌గా మారి స్లిమ్ బెల్ట్, హిప్ బెల్ట్‌గా వచ్చాయి. దీని వల్ల బాడీషేప్ చక్కగా కనిపిస్తుంది. అటూ సాంప్రదాయమైన డ్రెస్సెస్, ఇటు మోడ్రన్ డ్రెస్సెస్.. ఇలా ఎలాంటి డ్రెస్సెస్‌పైనా కూడా సెట్ అయిపోతాయి. ఇవి బ్లేజర్స్‌పై కూడా బాగుంటాయి. ప్రజెంట్ మార్కెట్లో చాలా మోడల్స్, మెటల్స్ ఇలా ఎలా అయినా దొరుకతాయి. అయితే బ్లేజర్స్‌పై వాడాలంటే బ్లాక్, హాఫ్ వైట్‌లోవి ఎంచుకోవచ్చు.

చీరలు కట్టుకున్నప్పుడు ఇలా రెడీ అయితే లుక్ అదిరిపోద్ది.. సన్ గ్లాసెస్ అటూ ఫ్యాషన్‌గా కనిపిస్తూనే ఇటు కళ్ళని కూడా కాపాడుతుంది. ఇది చాలా మంది కేవలం బీచెస్‌కి వెళ్ళినప్పుడు మాత్రమే పెట్టుకుంటారు. కానీ, అలా కాదు ఎండలో బయటికి వెళ్ళినప్పుడు ఎప్పుడైనా వేసుకోవచ్చు. అయితే, అందుకోసం మీరు చక్కగా మీకు సూట్ అయ్యే సన్ గ్లాసెస్‌ని ఎంచుకోవచ్చు. వాచెస్ కూడా మీ ఫ్యాషన్ ట్రెండ్‌ని పెంచుతాయి. మనలో చాలా మంది డ్రెస్సెస్‌కి సూట్ అయ్యే వాచెస్‌ని పెట్టుకుంటారు. దీని వల్ల మరింత ఫ్యాషన్‌గా కనిపిస్తారు. అందుకోసం మీరు మంచి అందమైన, బ్రాండెడ్ వాచెస్ ఎంచుకోవచ్చు. ఈ మధ్యకాలంలో చాలా మంది స్మార్ట్ వాచెస్ వాడుతున్నారు. అలా అయినా వాడొచ్చు. లేదా బ్రాస్‌లెట్స్‌ని కూడా ట్రై చేయొచ్చు అదే విధంగా నెక్‌పీస్, బ్యాంగిల్స్, చెవిపోగులు కూడా మనల్ని ఫ్యాషన్ ఐకానిక్‌గా కనిపిస్తాయి. చెవులు, చేతులు, మెడపై ఇలా వీటిని కూడా స్టేట్‌మెంట్ పీసెస్ ఎంచుకోండి. ముక్కెర పెట్టుకోవాలనుకుం టున్నారా.. ఇలాంటివి బావుంటాయ్.. హ్యాండ్ బ్యాగ్స్.. హ్యాండ్ బ్యాగ్స్ అనేవి కూడా మీ ఫ్యాషన్‌ని ఎలివేట్ చేస్తాయి. కాబట్టి, మంచి హ్యాండ్ బ్యాగ్ ట్రై చేయండి. ఇందులో బ్రాండ్‌వి అయితే బావుంటాయి. అందుకోసం డబ్బు ఎక్కువగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదండి.. మన బడ్జెట్‌ని కూడా ఎంచుకోవచ్చు. అదే విధంగా, ఒకటే బ్యాగ్ కాకుండా ఓ రెండు మూడు కొని పెట్టుకోండి. అవి అకేషన్‌ని బట్టి స్టైల్ చేయొచ్చు. ఇందులో మీ బ్యూటీ ప్రోడక్ట్స్‌ని కూడా ఈ బ్యాగులోనే పెట్టుకు నేలా ప్లాన్ చేయండి. అందుకోసం ముందుగానే అన్ని ఆలోచించి వాటిని కొనడం మంచిది.

# పిల్లలకి మసాజ్ చేసే ఆయిల్‌ని ఇంట్లోనే తయారుచేయండిలా









సాధారణంగా పిల్లలకి స్నానం చేయించే ముందు నూనెతో మసాజ్ చేస్తారు. దీని గురించి బయట నుంచి కొనుక్కొని మసాజ్ చేస్తారు. అలా బయట నుంచి తీసుకొచ్చింది కాకుండా ఇంట్లోనే పిల్లల జుట్టు, స్కిన్ పెద్దలతో పోలిస్తే డిఫరెంట్‌గా ఉంటాయి. వారు వాడే ప్రోడక్ట్స్‌లో ఏదైనా కెమికల్స్ ఉంటే అది స్కిన్, హెయిర్‌పై నెగెటీవ్ ఎఫెక్ట్స్‌ని చూపిస్తాయి. పిల్లలకి బాత్ ఆయిల్స్ ప్రోడక్ట్స్ తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. నేడు మార్కెట్లో చాలా ప్రోడక్ట్స్ అందుబాబులో ఉంటున్నాయి. అవన్నీ కూడా ఎంత వరకూ సురక్షితమో తెలుసుకోవాలి. అందుకే, ఎలాంటి కెమికల్స్ లేకుండా ఇంట్లోనే తయారు చేయాలి.

బేబి హెయిర్ ఆయిల్‌ని తయారు చేసేందుకు ముందుగా ఆముదం తీసుకోండి. అదే విధంగా, స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ ఓ కప్పు తీసుకోండి. అందులో మీకు కావాలంటే ఓ చుక్క లావెండర్ ఆయిల్ కలపండి. వీటన్నింటిని బాగా కలపండి. ఇలా తయారైన ఆయిల్‌ని బేబి స్కిన్, హెయిర్‌కి కూడా అప్లై చేయొచ్చు. ఇవి గుర్తుపెట్టుకోండి.. ఈ నూనెని తయారు చేయడానికి మీరు కొబ్బరి నూనెతో పాటు ఆలివ్ ఆయిల్‌ని వాడినప్పుడు అవి స్వచ్ఛమైనవే తీసుకోవాలి. ఇందుకోసం కొబ్బరినూనెని ఇంట్లోనే తయారు చేయొచ్చు. ఇవి స్వచ్ఛంగా లేకపోతే చాలా చర్మ సమస్యలు వస్తాయి.

డబుల్ బాయిల్.. బేబి ఆయిల్ అప్లై చేసేటప్పుడు డబుల్ బాయిల్డ్ మెథడ్‌లో ఆయిల్‌ని వేడి చేయండి. చాలా మంది ఓ గిన్నెలో నేరుగా వేడి చేస్తారు. కానీ, అస్సలు అలా చేయొద్దు. డబుల్ బాయిల్ మెథడ్‌లో నూనె వేసి వేడి చేసి దాంతో మసాజ్ చేయండి. ఇలా తయారుచేసిన నూనెని ఓ గాజు సీసాలో ఉంచండి. ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్టకపోవడమే మంచిది. అలాగే ఆయిల్‌ని ఎండలో పెట్టండి. పెద్దవారు ఏదైనా బ్యూటీ ప్రోడక్ట్ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేస్తాం. కొంచెం తీసుకుని చేతికి రాస్తారు. అలానే ఇప్పుడు రాయండి. ఏం ఇబ్బంది లేకపోతే అప్పుడు మాత్రమే వాడండి. వాడే ముందు కూడా ఓ సారి వారి చేతిపై కాస్తా రాసి చూడండి. ఎలాంటి సమస్య రాకపోతే అప్పుడు జుట్టుకి, చర్మంపై మసాజ్ చేసి స్నానం చేయించండి. అయితే ఎక్కువ రోజులు నూనెని వాడొద్దు. ఎప్పటికప్పుడు తాజాగా తయారు చేసిన నూనెని మాత్రమే వాడండి. అయితే, ఇవన్నీ కూడా స్వచ్ఛమైనవి వాడితే మరీ మంచిది.

# పిల్లల్ని ఇలా అస్సలు కూర్చోనివ్వకండి..



మనం కూర్చునే పొజిషన్‌ని బట్టి కూడా హెల్త్ కండీషన్ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే పిల్లలు ఒక్కోసారిఆకారంలో కూర్చుంటారు. అలాంటప్పుడు ఏం జరుగుతుంది.. ఏమైనా సమస్యలొస్తాయా.. రాకుండా ఏం చేయాలో తెలుసుకోండి.

పిల్లలకి ఎన్నో అలవాట్లు ఉంటాయి. వారు తెలిసి తెలియక చేసే కొన్ని పనులు పెద్దవారికి చాలా ఇష్టం. వారి బుజ్జి బుజ్జి మాటలు, బుడి బుడి నడకలు, కాస్తా తింగరి చేష్టలు ఇలాంటివన్నీ కూడా వారు ఎదుగుతున్న క్రమంలో పెద్దవారు బాగా ఎంజాయ్ చేస్తారు.

పిల్లలు కూర్చునే విధానంలో చాలా కొత్తదనం ఉంటుంది. ఒక్కోరోజు ఒక్కోలా కూర్చుంటారు. అలా కూర్చునే విధానంలో %ఔ% ఆకారంలో కూర్చుంటారు. ఇది కాస్తా వింతగా ఉన్నా మనకి ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఇలా పిల్లలు కూర్చోగలరు కానీ, పెద్దలు కూర్చోలేరు. పిల్లలు ఎంతసేపైనా ఇలా కూర్చోగలరు. కానీ, నిజానికి అస్సలు అలా కూర్చోకూడదని చెబుతున్నారు నిపుణులు. ఇలా కూర్చుంటే వెంటనే వారిని అలా కూర్చోకూడదని తెలియజేయాలి. ఏం జరుగుతుందంటే.. కొంత మంది పిల్లలు కాస్తా తక్కువ సమయం ఇలా కూర్చుంటే.. మరికొంత మంది పిల్లలు ఎక్కువసేపు ఇలా కూర్చుంటారు. అయితే, ఇదే అలవాటుగా మారితే అది వారి శరీర ఆకృతి, కదలికలపై కూడా ప్రభావం చూపుతుంది. ఇలా కూర్చున్నప్పుడు కండరాలు బలపడవు. ఎందుకంటే ఈ భాగంలోని కండరాలు ఎలాంటి పనిచేయవు. ఇలా కూర్చుంటే వెన్నెముక కండరాలు బలహీనమవుతాయి. ఈ పోశ్చర్ కారణంగా కండరాలు వంకరగా మారతాయి.

ఈ పోశ్చర్‌లో కూర్చున్న పిల్లలకి ఎముకలకి సంబంధించిన వ్యాధులు, యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్ సమస్యలు, వెన్నునొప్పి మొదలైన సమస్యలొస్తాయి. కూర్చున్నప్పుడు బ్యాలెన్స్ తగ్గుతుంది. దీంతో ఎదుగుదల ఉండదు. నడిచేటప్పుడు పాదాల ఎదుగుదల ఉండదు. నడుము సమస్యలు, నడుము బలహీనంగా మారడం, కండరాల బలహీనమవ్వడం వంటి సమస్యలొస్తాయి. సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లలు, బ్రెయిన్ ఎదుగని పిల్లలు, తొడ కండరాల సమస్యలు ఉన్న పిల్లలు కూడా ఈ విధంగా కూర్చుంటారు.

పిల్లలు ఇలా కూర్చున్నప్పుడు వెంటనే వారికి చెప్పి మామూలుగా కూర్చోమని చెప్పాలి. అదే విధంగా, బయటకి వెళ్ళి ఆడుకోమనండి. ఎక్కువసేపు ఒకే పోశ్చర్‌లో కూర్చోకుండా చూడండి. అవసరమనుకుంటే డాక్టర్స్ హెల్ప్ తీసుకోండి. పిల్లలు ఈ పొజిషన్‌లో కూర్చోకుండా చూడండి. ఒక్కసారిగా ఈ అలవాటుని దూరం చేయాలంటే కష్టం. కానీ, మెల్లిమెల్లిగా ఈ అలవాటుని దూరం చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# అబార్షన్ కావాలని ట్యాబ్లెట్స్ వాడుతున్నారా..



అబార్షన్ చేయించుకునేందుకు నేడు ఎన్నో మార్గాలు ఉన్నాయి. ఇందులో ట్యాబ్లెట్స్ వేసుకోవడం కూడా ఓ పద్ధతి. దీని గురించి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి. కొంతమంది పిల్లలు అప్పుడే వద్దనుకుంటారు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అయినా ప్రెగ్నెంట్ అయితే.. ముందుగా డాక్టర్‌ని సంప్రదించాలి. అంతేకానీ, సొంత వైద్యం వాడొద్దు. వీటితో పాటు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో వర్తుర్ మణిపాల్ హాస్పిటల్ గైనకాలజీ కన్సల్టెంట్ డా. హీరా మర్ది మాటల్లో తెలుసుకోండి. గర్భస్రావం అనేది గర్భంలో ఏర్పడిన పిండాన్ని తీసేయడం. ఇందుకోసం డాక్టర్స్ 10 వారాల వరకూ గర్భాన్ని తొలగించడానికి ట్యాబ్లెట్స్‌ని ఇస్తారు. దీని వల్ల గర్భస్రావం తగ్గుతుది. మొదటి ఏడు వారాల్లోపు మాత్రల తో గర్భాన్ని తొలగించడం అవుతుంది.ప్రకారం, మాత్రల్ని వాడి గర్భంలో 7 వారాల, 49 రోజుల్లోగా గర్భ స్రావం చేయొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థల ప్రకారం, వైద్య గర్భ స్రావానికి 10 వారాల సమయం ఉంటుంది. కానీ, ఇది డాక్టర్స్ మాత్రమే పరీక్షించి చెబుతారు. సాధారణంగా, ఈ సందర్భంల ఎన్ని వారాలు గడిచిపోయాయో తెలుసుకోవడానికి లాస్ట్ పీరియడ్స్ గుర్తుపెట్టుకోవాలి. డాక్టర్స్ ప్రకారం, మీరు నివసిస్తున్న ప్రదేశాలు బట్టి కూడా చట్టాలు భిన్నంగా ఉంటాయి. డాక్టర్స్ సూచించిన ప్రకారం మెడిసిన్ తీసుకుంటే మంచిది. అయితే, ఈ మెడిసిన్ తీసుకునేటప్పుడు మీరు కొన్ని సమస్యల్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. అవి హార్మోన్ల మార్పులు, తిమ్మిర్లు, నొప్పులు ఉంటాయి. పీరియడ్స్ టైమ్‌లో బ్లీడింగ్ నార్మల్ కంటే ఎక్కువగా ఉంటుంది. ఇది మాత్రమే కాదు. రక్తస్రావం మరికొన్ని రోజులు ఎక్కువగా ఉండొచ్చు. కొందరికి విపరీతమైన వికారం, అలసట, బలహీనత కూడా ఉంటుంది. ఇది కొద్దిగా ఉంటాయి. చాలా రోజుల పాటు సమస్య ఉంటే డాక్టర్‌ని సంప్రదించడం మంచిది. మీరు అబార్షన్ గురించి వెళ్ళినప్పుడు డాక్టర్స్ అవసరమైన చర్యలు తీసుకుంటారు.

# భారత్‌లోకి టెస్లా ఎంట్రీ..!

ఈ రెండు నగరాల్లోనే షోరూమ్‌లను ఏర్పాటు చేయనున్న ఎలాన్ మస్క్ కంపెనీ..!




అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా భారత్ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా అడుగులు వేస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, టెస్లా సీఈవో ఎలాన్ మధ్య ఇటీవల సమావేశమైన విషయం తెలిసిందే. ఈ భేటీ తర్వాత కంపెనీ కీలకమైన చర్యలు తీసుకుందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి.

అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా భారత్ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా అడుగులు వేస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, టెస్లా సీఈవో ఎలాన్ మధ్య ఇటీవల సమావేశమైన విషయం తెలిసిందే. ఈ భేటీ తర్వాత కంపెనీ కీలకమైన చర్యలు తీసుకుందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రధానితో భేటీ తర్వాతి రోజే టెస్లా భారత్‌లో ఉద్యోగులను నియమించుకునే ప్రక్రియను ప్రారంభించి నట్లు పలు నివేదికలు తెలిపాయి. టెస్లా కంపెనీ భారత్‌లోని పలు నగరాల్లో షోరూమ్‌లను తెరిచేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం. ఓ నివేదిక ప్రకారం భారత్‌లో తొలి రెండు షోరూమ్‌లను దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాలను ఎంపిక చేసినట్లు నివేదిక పేర్కొంది. గతేడాది కాలం నుంచి టెస్లా భారత్‌లో షోరూం కోసం స్థలాలను పరిశీలించింది.

ప్రపంచంలోనే అతిపెద్ద ఆటో మార్కెట్‌లో ప్రవేశించేందుకు తాజాగా ప్రయత్నాలను మరోసారి ముమ్మరం చేసింది. వాస్తవానికి గతంలో దిగుమతి సుంకాల నేపథ్యంలో భారత్‌లో ఎంట్రీ ప్రణాళికలను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. టెస్లా తొలి షోరూమ్‌ను ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఏరోసిటీ ప్రాంతంలో ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు నివేదిక పేర్కొంది. ప్రపంచ కంపెనీల హొటల్స్, రిటైల్ షాప్స్, కార్యాలయాలకు దగ్గరగా ఉన్నందున.. టెస్లా ఏరోసిటీనే ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ఇక ముంబయిలో టెస్లా తన షోరూమ్‌ను బంద్రా కుర్లా కాంప్లెక్స్ (%దీఖజ%)కు, ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోనే ఉండనున్నది. ఇక ఢిల్లీ, ముంబయి షోరూమ్స్ దాదాపు 5వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండనున్నాయి. షోరూమ్‌ల ప్రారంభ తేదీలు ఖరారు కాలేదని తెలుస్తున్నది. టెస్లా ప్రారంభంలోనే దిగుమతి చేసుకున్న ఎలక్ట్రిక్ కార్లను మాత్రమే విక్రయిస్తుంది. ఆ తర్వాత స్థానికంగా అసెంబ్లీ పాయింట్ లేదంటే.. ప్లాన్‌ను నెలకొల్పే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తున్నది.

భారత్‌లో ఎంట్రీ ఇస్తున్న సమయంలో టెస్లా కంపెనీ మోడల్-3, మోడల్-ఎస్, మోడల్-వై వంటి ఫ్లాగ్‌షిప్ మోడల్స్‌ను విక్రయించే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా.. టెస్లా ఇటీవల భారత్‌లో ఉద్యోగుల నియామకం కోసం ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ లింక్డ్ఇన్‌లో 13 ప్లేసెస్ కోసం కంపెనీ దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో కస్టమర్ సర్వీస్, బ్యాక్-ఎండ్ ఆపరేషన్స్, తదితర రోల్స్‌కు సంబంధించి నియామకాలు చేపట్టనున్నది. కస్టమర్ సపోర్ట్ స్పెషలిస్ట్, ఆర్డర్ ఆపరేషన్స్ స్పెషలిస్ట్, బిజినెస్ ఆపరేషన్స్ అనలిస్ట్, సర్వీస్ మేనేజర్, ఇన్‌సైడ్ సేల్స్ అడ్వైజర్, స్టోర్ మేనేజర్, డెలివరీ ఆపరేషన్స్ స్పెషలిస్ట్, పార్ట్స్ అడ్వైజర్, సర్వీస్ అడ్వైజర్, కస్టమర్ సపోర్ట్ సూపర్‌వైజర్, సర్వీస్ టెక్నీషియన్ తదితర పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానించింది.




# ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్

**కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు చేతులమీదుగా దీన్ని ఆవిష్కరించింది.**

ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్ ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) సంస్థ మంగళవారం ఓ సరికొత్త ప్లాన్‌ను పరిచయం చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు చేతులమీదుగా దీన్ని ఆవిష్కరించింది.

ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) సంస్థ మంగళవారం ఓ సరికొత్త ప్లాన్‌ను పరిచయం చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు చేతులమీదుగా దీన్ని ఆవిష్కరించింది. ఇక ఇదో నాన్-లింక్డ్, వ్యక్తిగత/బృంద, పొదుపు, తక్షణ యాన్యుటీ ప్లాన్. సింగిల్ లైఫ్, జాయింట్ లైఫ్ యాన్యుటీ రకాల కోసం విస్తృత శ్రేణిలో యాన్యుటీ ఆప్షన్లను అందిస్తుంది. జీవించి ఉన్న పాలసీదారులకైనా, మరణించిన పాలసీదారుల నామినీలు, వారసులకైనా ప్లాన్ నిబంధనలకు లోబడి ఎంచుకున్నవిధంగా ఒకేసారి లేదా వాయిదా పద్ధతుల్లో చెల్లింపులుంటాయి. ఈ కార్యక్రమంలో ఆర్థిక సేవల విభాగం అదనపు కార్యదర్శి ఎంపీ తంగిరాల, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ కుమార్ గోయల్‌లతోపాటు ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మహంతీ ఇతర మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్.



రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా నాలుగో ఏడాది భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. కంపెనీ రూ.17.5లక్షల కోట్లతో బర్గండి ప్రైవేట్, హురున్ ఇండియా-500 జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది.

రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా నాలుగో ఏడాది భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. కంపెనీ రూ.17.5 లక్షల కోట్లతో బర్గండి ప్రైవేట్, హురున్ ఇండియా-500 జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. టీసీఎస్ కంపెనీ రూ.16.1లక్షల కోట్లతో రెండోస్థానంలో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.14.2లక్షల కోట్లతో మూడోస్థానంలో ఉన్నది. రిలయన్స్ వాల్యుయేషన్ ఏడాదిలో 12శాతం పెరగ్గా.. టీసీఎస్ వాల్యుయేషన్ 30శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 26శాతం పెరిగింది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వాల్యుయేషన్ పరంగా అత్యధికంగా లాభపడింది. సంవత్సరంలో విలువ 297శాతం పెరిగింది. అలాగే, ఐనాక్స్ విండ్, జెప్టో వాల్యుయేషన్ సైతం దాదాపు మూడు రెట్లు పెరిగాయి. భారతీయ ఎయిర్‌టెల్ రెండుస్థానాలు ఎగబాకి.. తొలిసారిగా తొలి ఐదుస్థానంలోకి దూసుకెళ్లింది. కంపెనీ విలువ 75శాతం పెరిగి.. రూ.9.74లక్షల కోట్లకు చేరింది. మరో వైపు ఐపోపీకి సన్నాహాలు చేస్తున్న ఎన్ఎస్ఈ సంస్థ విలువ రూ.4.7లక్షల కోట్లతో అన్‌లిస్టెడ్ కంపెనీల్లో అగ్రస్థానంలో ఉన్నది. సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, జోహో, జెరోధా, మేఘా ఇంజినీరింగ్, పార్లే ప్రొడక్ట్స్, ఇంటాస్ ఫార్మా, డ్రీమ్ 11, రేజర్ పే, అమాల్గమేషన్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2024 బర్గండి ప్రైవేట్ హురున్ ఇండియా 500 కంపెనీల మొత్తం విలువ రూ.324 లక్షల కోట్లు (సుమారు3.8 ట్రిలియన్ డాలర్లు). ఇది భారత్, యూఏఈ, ఇండోనేషియా, స్పెయిన్ ఆర్థిక వ్యవస్థల మొత్తం జీడీపీ కంటే ఎక్కువ. టాప్ 10 కంపెనీల మొత్తం విలువ సౌదీ అరేబియా జీడీపీ కంటే ఎక్కువకావడం గమనార్హం.

# ఎన్ఎస్ఈ విలువ రూ.4.7 లక్షల కోట్లు

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) విలువ రూ.4.7 లక్షల కోట్లకు చేరిందని ఓ తాజా నివేదిక పేర్కొన్నది. దేశంలోని అతిపెద్ద ఈక్విటీ మార్కెట్ వేదికల్లో ఒకటైన ఎన్ఎస్ఈ.. త్వరలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన, నమోదుకాని 500 భారీ సంస్థలతో బుర్గండి ప్రైవేట్ హురున్ ఇండియా 2024కుగాను ఓ జాబితాను తీసుకొచ్చింది. ఇందులో గత ఏడాది ఎన్ఎస్ఈ విలువ ఏకంగా 201 శాతం పుంజుకున్నట్టు తేలింది. ఇక దేశంలో అత్యంత విలువైన కంపె నీల్లో ఎన్ఎస్ఈ 10వ స్థానంలో ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఎన్ఎస్ఈ స్థూల ఆదాయం 28 శాతం పుంజుకొని రూ. 16,352 కోట్లుగా నమోదైంది. పన్ను అనంతర లాభం 51 శాతం ఎగిసి రూ.8,306 కోట్లుగా ఉన్నది. కాగా, ఇటీవలే లిస్టింగ్ ప్రక్రియను మొదలుపెట్టిన ఎన్ఎస్ఈ.. మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి దరఖాస్తు చేసుకున్నది. పబ్లిక్ ఇష్యూలో 10 శాతం వాటాలను విక్రయించే వీలున్నట్టు అంచనా. రూ.17.5 లక్షల కోట్ల విలువతో ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) హురున్ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నది. రూ.16.1 లక్షల కోట్లతో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రెండో స్థానంలో ఉండగా, 30 శాతం వృద్ధిని సాధించినట్టు హురున్ పేర్కొన్నది. గ్రూప్‌లవారీగా చూస్తే. టాటా గ్రూప్ విలువ 37 శాతం వృద్ధితో రూ.32.27 లక్షల కోట్లుగా ఉన్నది. రిలయన్స్ గ్రూప్ రూ.19.71 లక్షల కోట్లుగా ఉంటే.. గౌతమ్ అదానీ గ్రూప్ విలువ రూ. 13.40 లక్షల కోట్లుగా తేలింది. ఇక ఈసారి జాబితాలో చోటు దక్కించుకున్న 500 కంపెనీల్లో ప్రతీదాని విలువ బిలియన్ డాలర్లపైనే. ఈ మొత్తం కంపెనీల వాల్యూ కూడా 3.8 ట్రిలియన్ డాలర్లను తాకింది. రెవిన్యూ ట్రిలియన్ డాలర్లుగా ఉంటే..లాభం రూ.8 లక్షల కోట్లుగా ఉన్నది.

# 400 లక్షల కోట్ల దిగువకు..



బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల విలువ రూ.400 లక్షల కోట్ల దిగువకు పడిపోయింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు తరలించుకుపోతుండటం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలతో మదుపరుల్లో సెంటిమెంట్ నీరుగారింది.

ముంబై, ఫిబ్రవరి 18: బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల విలువ రూ.400 లక్షల కోట్ల దిగువకు పడిపోయింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు తరలించుకుపోతుండటం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలతో మదుపరుల్లో సెంటిమెంట్ నీరుగారింది. దీంతో అమ్మకాలకు మొగ్గుచూపడంతో మంగళవారం రూ.2,01,032.5 కోట్లు కరిగిపోయి రూ.3,89,31,067.30 కోట్ల(4.58 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. గతేడాది ఏప్రిల్‌లో తొలిసారిగా రూ.400 లక్షల కోట్ల మార్క్‌ను అధిగమించిన బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల విలువ 10 నెలల్లో ఈ మైలురాయిని కోల్పోవడం విశేషం. గతేడాది సెప్టెంబర్ 27న చారిత్రక గరిష్ఠ స్థాయి 85,978.25 పాయింట్లను తాకిన బీఎస్ఈ సెన్సెక్స్ ప్రస్తుతం 10,010.86 పాయింట్లు లేదా 11.64 శాతం వాటాను కోల్పోయింది.

సూచీలదీ అదేదారి స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఎఫ్ఐఐల పెట్టుబడులు ఉపసంహరణ, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలతో మంగళవారం సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 29.47 పాయింట్లు నష్టపోయి 75,967.39 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ కూడా 14.20 పాయింట్లు కోల్పోయి 22,945.30 వద్ద స్థిరపడింది. మార్కెట్లో ఇండస్ఇండ్ బ్యాంక్, మహీంద్రాఅండ్ మహీంద్రా, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, ఐటీసీ, టాటా మోటర్స్, సన్‌ఫార్మా షేర్లు నష్టపోగా..ఎన్‌టీపీసీ, టెక్ మహీంద్రా, జొమాటో, పవర్‌గ్రిడ్, కొటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఇండస్ట్రియల్స్ 1.51 శాతం నష్టపోగా, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.19 శాతం, టెలికం 1.06 శాతం, క్యాపిటల్ గూడ్స్, వాహన రంగ షేర్లు నష్టపోయాయి. కానీ, యుటిలిటీ, ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ఎనర్జీ సూచీలకు మదుపరుల నుంచి మద్దతు లభించింది.



# భూమివైపు దూసుకొస్తున్న "సిటీ కిల్లర్"..

భూమివైపుగా ఓ గ్రహ శకలం దూసుకు వస్తుందని నాసా తెలిపింది. అయితే ఇది ఇండియాలోని కోల్‌కతా, ముంబై సహా ఢాకా, బొగోటా, అబిడ్జాన్, లాగోస్, ఖార్టూమ్ వంటి నగరాలపై పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చింది. ఇదే కనుక జరిగితే అత్యంత జన సాంద్రత కల్గిన ఆ ప్రాంతం పూర్తిగా నాశనం అవుతుందని వివరించింది. ఒక నగరాన్ని పూర్తిగా నాశనం చేసే సామర్థ్యం ఉన్నందునే ఈ శకలానికి.. "సిటీ కిల్లర్" అనే పేరు పెట్టినట్లు స్పష్టం చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

భూమి వైపు ఓ గ్రహ శకలం దూసుకు వస్తుందని నాసా తాజాగా ప్రకటించింది. పేరుగా నామ కరణం చేసిన ఈ గ్రహశకలం.. చూసేందుకు చిన్నగా ఉన్నా దాని ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చింది. ఇది 2032లో భూమిని ఢీకొట్టబోతుండగా.. ఆ ప్రాంతాలపై పడే అవకాశం ఉందని వివరించింది. ముఖ్యంగా ఐదు నగరాల్లో పడే ఛాన్స్ అత్యధికంగా ఉన్నట్లు తెలుపగా.. అందులో భారత దేశానికి చెందిన రెండు ప్రాంతాలున్నాయి. అవే కోల్‌కతా, ముంబై. ఈ గ్రహశకలం ఏ ప్రాంతంలో పడితే.. ఆ నగరం అంతా కాలి బూడిద అయిపోతుందని.. అందుకే దానికి "సిటీ కిల్లర్"గా పేరు పెట్టినట్లు వెల్లడించింది. ఈ వార్త తెలిసినప్పటి నుంచి భారత ప్రజలంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

2024 అనే సాంకేతిక నామం కల్గిన ఆస్టరాయిడ్.. భూమి వైపు దూసుకు వస్తుందని తాజాగా నాసా ప్రకటించింది. అయితే భూమి వైపు వస్తున్నా కొద్దీ.. భూమండలాన్ని ఢీకొట్టే అవకాశం మరింత పెరుగుతూ వస్తోందని వివరించింది. ఇప్పటి వరకు దాన్ని గమనించగా.. అది భూమిని తాకే అవకాశం 3.1 శాతంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఇది ఒకవేళ భూమిని ఢీకొడితే.. ఆ పెద్ద నగరం పూర్తిగా నాశనం అవుతుందని చెప్పుకొచ్చింది.

ఈ సిటీ కిల్లర్ భూగ్రహాన్ని ఢీకొట్టే శాతం 2.6 శాతంగా ఉన్నట్లు గతంలో ప్రకటించగా.. 2024 జనవరి నెల నాటికి దీని శాతం కేవలం 1. కానీ ఏడాదిలోనే 3.1 శాతానికి పెరగడంతో శాస్త్రవేత్తలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలనే దాన్ని నిత్యం పరిశీలిస్తున్నారు. అయితే కేవలం 40 నుంచి 90 మీటర్ల పరిమాణంలో ఉన్న ఇది.. భూమిపైకి చేరితే వాయు విస్ఫోటనంగా మారే ఛాన్స్ ఉన్నట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. దీని వల్లే పెద్ద ఎత్తున ప్రమాదం జరిగబోతుందని అంచనా వేస్తున్నారు.

దీని వల్ల ప్రపంచం మొత్తం నాశనం అయ్యే అవకాశం లేకపోయినా.. ఓ నగరం మొత్తం కాలి బూడిద అవుతుందని నాసా సైంటిస్టులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ సిటీ కిల్లర్ 2032లో డిసెంబర్ 22వ తేదీన భూమిని ఢీకొట్టబోతున్నట్లు అంచనా వేస్తున్నారు. అలాగే ఇది భూమిపై ఉన్న తూర్పు పసిఫిక్, ఉత్తర దక్షిణ అమెరికా, అట్లాంటిక్, ఆఫ్రికా, అరేబియా సముద్రం, దక్షణాసియ ప్రాంతాల్లో పడే అవకాశం ఎక్కువగా ఉందని వివరిస్తున్నారు. అలాగే ఈ దేశాల్లోని ముంబై, కోల్‌కతా, ఢాకా, బొగోటా, అబిడ్జాన్, లాగోస్, ఖార్టూమ్ వంటి నగరాల్లో పడితే.. పెద్ద ఎత్తున జనాలు ప్రాణాలు కోల్పోతారని.. ఆయా నగరం మొత్తం పూర్తిగా తుడిచి పెట్టుకుపోతుందని చెప్పుకొచ్చారు. చూడాలి మరి ముమ్ముందు ఏం జరగనుంది అనేది.

**ఐదు నగరాల్లో పడే ఛాన్స్ అత్యధికంగా ఉన్నట్లు తెలుపగా.. అందులో భారత దేశానికి చెందిన రెండు ప్రాంతాలున్నాయి. అవే కోల్‌కతా, ముంబై. ఈ గ్రహశకలం ఏ ప్రాంతంలో పడితే.. ఆ నగరం అంతా కాలి బూడిద అయిపోతుందని.. అందుకే దానికి "సిటీ కిల్లర్"గా పేరు పెట్టినట్లు వెల్లడించింది. ఈ వార్త తెలిసినప్పటి నుంచి భారత ప్రజలంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.**

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా..

తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి సీఎం, రేపే ప్రమాణ స్వీకారం

ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠంపై మరోసారి మహిళ కూర్చోనున్నారు. ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తాను ఎన్నుకున్నారు. ఢిల్లీ బీజేఎల్పీ సమావేశంలో రేఖా గుప్తాను ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రేపు మధ్యాహ్నం ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. విద్యార్థి దశ నుంచే బీజేపీలో కీలక పాత్ర పోషించిన రేఖా గుప్తా.. ఇప్పుడు ఢిల్లీ సీఎం పదవిని దక్కించుకున్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజయేంద్ర వర్మకు అవకాశం కల్పించారు.

ఢిల్లీ సీఎం ఎవరు అనేదానిపై సస్పెన్స్ వీడింది. ఎట్టకేలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఎవరు అనే ఉత్కంఠకు తెరపడింది. 12 రోజుల నిరీక్షణకు తెరతీస్తూ.. రేఖా గుప్తాను ఢిల్లీ ముఖ్యమంత్రిగా బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. ఢిల్లీ తదుపరి సీఎంగా రేఖా గుప్తాను ఎంపిక చేశారు. ఇక మొదటి నుంచి సీఎం రేసులో ముందువరుసలో ఉన్న పర్వేష్ వర్మకు మొండిచేయి ఎదురైంది. తాజాగా ఢిల్లీ ఎమ్మెల్యేగా రెండుసార్లు పోటీ చేసినా ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలోనే తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొంది.. నేరుగా ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోనున్నారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా రేఖా గుప్తా రెండుసార్లు ఎన్నికయ్యారు. ఢిల్లీ పీతంపురా నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఢిల్లీ మేయర్‌గా పనిచేశారు. ఈ క్రమంలోనే విజేంద్ర గుప్తాను అసెంబ్లీ స్పీకర్‌గా నియమించారు.




బీజేపీ ఎమ్మెల్యేలు సమావేశమై.. రేఖా గుప్తాను ఏకగ్రీవంగా బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారు. దీంతో ఢిల్లీకి సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, ఆతిశీ తర్వాత నాలుగో మహిళా సీఎంగా పగ్గాలు చేపట్టబోతున్నారు. రేపు మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నారు. ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తాతోపాటు మరో ఆరుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నట్లు తెలుస్తోంది. విద్యార్థి దశ నుంచే బీజేపీలో చురుగ్గా పాల్గొన్న రేఖా గుప్తా.. కౌన్సిలర్‌గా రాజకీయ జీవితం ప్రారంభించారు.

ఢిల్లీలోని షాలీమార్ బాగ్ శాసనసభ నియోజకవర్గం నుంచి 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసినా రేఖా గుప్తా.. సమీప ప్రత్యర్థి ఆప్‌కు చెందిన బందనాకుమారి చేతిలో ఓటమి పరాజయం పాలయ్యారు.

ఇక ఇటీవలి ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి బందనాకుమారిని 29వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు. రేఖా గుప్తా బీజేపీలో ఎన్నో కీలక బాధ్యతలను నిర్వర్తించారు. బీజేపీ ఢిల్లీ శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

# 270 కిలోల రాడ్డు మెడపై పడి..
# యువ పవర్ లిఫ్టర్ యశ్తికా ఆచార్య మృతి



రాజస్థాన్‌కు చెందిన ఓ 17 ఏళ్ల యువ మహిళా పవర్ లిఫ్టర్ యశ్తికా ఆచార్య ప్రాణాలు కోల్పోయారు. రోజూలాగే ప్రాక్టీస్ చేస్తున్న ఆమె జిమ్‌లో 270 కిలోల బరువున్న రాడ్డును ఎత్తబోయింది. ఎంతో కష్టపడి దాన్ని పైకెత్తగా.. ప్రమాదవశాత్తు అది జారి తన మెడపైనే పడింది. దీంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలగా.. వెంటనే ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. గతంలో జూనియర్ నేషనల్ గేమ్స్‌లో స్వర్ణ పతక విజేతగా నిలిచిన ఆమె మృతితో రాష్ట్ర వ్యాప్తంగా విషాద ఛాయలు అలముకున్నాయి.

రాజస్థాన్‌లోని యువ మహిళా పవర్ లిఫ్టర్ యశ్తికా ఆచార్య మృతి చెందారు. 17 ఏళ్ల వయసు కల్గిన ఆమె గతంలో జూనియర్ నేషనల్ గేమ్స్‌లో స్వర్ణపతకం సాధించి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే రోజూలాగే బుధవారం రోజు జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న యశ్తికా.. 270 కిలోల బరువున్న రాడ్డును లేపింది. ఈక్రమంలోనే ప్రమాద వశాత్తు అది ఆమె మెడపై పడగా.. అక్కడికక్కడే కుప్ప కూలిపోయింది. ఆపై నిర్వాహకులు ఆస్పత్రికి తీసుకెళ్లగా.. పరీక్షించిన వైద్యులు ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు ధ్రువీకరించారు.

**నేడు 270 కిలోల బరువున్న రాడ్డును లేపబోయారు. ఎంతో కష్టపడి పైవరకు ఎత్తింతి కూడా. కానీ ప్రమాదవశాత్తు ఆ రాడ్డు జారిపడి యశ్తికా ఆచార్య మెడపై పడింది. ఆపై జిమ్ ట్రైనర్ కాళ్లప పడింది. ఈక్రమంలోనే యశ్తికా ఒక్కసారిగా కుప్పకూలగా.. ట్రైనర్ కూడా నొప్పితో విలవిల్లాడిపోయారు.**

రాజస్థాన్‌లోని బికనేర్‌కు చెందిన యశ్తికా ఆచార్యకు చిన్నప్పటి నుంచి పవర్ లిఫ్టింగ్ అంటే ఇష్టం. అది గుర్తించిన ఆమె కుటుంబ సభ్యులు.. చిన్నప్పటి నుంచే శిక్షణ ఇప్పించారు. ఈక్రమంలోనే ఆమె జూనియర్ నేషనల్ గేమ్స్‌లో పాల్గొన్నారు. అక్కడే సునాయసంగా బరువులు లేపి స్వర్ణ పతక విజేతగా నిలిచారు. ఇక అప్పటి నుంచి ఆమెకు మంచి గుర్తింపు రాగా.. కెరియర్‌లో దూసుకు వెళ్లానని మరింత గట్టిగా కష్టపడుతున్నారు. రోజూ జిమ్‌లోనే కసరత్తులు చేస్తూ దేశానికి మరెన్నో పథకాలు అందించాలనుకున్నారు. అయితే రోజూలాగే బుధవారం రోజు కూడా బికనేర్‌లోని జిమ్‌కు వెళ్లారు. అక్కడే ట్రైనర్ సాయంతో బరువులు ఎత్తేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా నేడు 270 కిలోల బరువున్న రాడ్డును లేపబోయారు. ఎంతో కష్టపడి పైవరకు ఎత్తింతి కూడా. కానీ ప్రమాదవశాత్తు ఆ రాడ్డు జారిపడి యశ్తికా ఆచార్య మెడపై పడింది. ఆపై జిమ్ ట్రైనర్ కాళ్లప పడింది. ఈక్రమంలోనే యశ్తికా ఒక్కసారిగా కుప్పకూలగా.. ట్రైనర్ కూడా నొప్పితో విలవిల్లాడిపోయారు.

విషయం గుర్తించిన జిమ్‌లోని సభ్యులు వెంటనే వారి వద్దకు వచ్చి ట్రైనర్‌ను లేపారు. అలాగే యశ్తికను చూశారు. ఆమె ఎంతకూ స్పందించకపోయేసరికి భయపడి వెంటనే అంబులెన్సు ద్వారా స్థానిక ఆస్పత్రికి తరలించారు. ట్రైనర్ కూడా వెంట తీసుకు వెళ్లారు. పరీక్షించిన వైద్యులు యశ్తికా అప్పటికే ప్రాణాలు కోల్పోయిందని చెప్పి.. ఆపై ట్రైనర్‌కు చికిత్స అందించారు. కూతురు మరణం గురించి తెలుసుకున్న యశ్తికా తల్లిదండ్రులు నేరుగా ఆస్పత్రికి చేరుకున్నారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తూ.. బిడ్డను చూడాలని గొడవ చేశారు.అప్పటికే అక్కడకు వచ్చిన పోలీసులు దగ్గరుండి ఆమె మృతదేహాన్ని చూపించారు. శవ పరీక్ష అనంతరం యశ్తికా మృతదేహాన్ని అప్పగిస్తామన్నారు. అలాగే ఈ కేసుపై ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. అంతేకాకుండా ట్రైనర్‌కు చిన్నపాటి గాయాలే అయ్యాయని.. త్వరలోనే ఆయన కోలుకుంటారని వైద్యులు చెప్పినట్లు స్పష్టం చేశారు. యువ పవర్ లిఫ్టర్ యశ్తికా మృతి వార్త తెలుసుకున్న రాష్ట్ర ప్రజలంతా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దేశానికి ఎన్నెన్నో పథకాలు తీసుకు వస్తుందని భావించిన అమ్మాయి లేకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామంటూ చెప్పుకొస్తున్నారు.

# విజయ్ దేవరకొండ సినిమా చేయడం నా కూతురికి ఇష్టం లేదు..



విజయ్ దేవరకొండ, అనన్య పాండే జంటగా నటించిన సినిమా 'లైగర్'. ఈ చిత్రంతో విజయ్ బాలీవుడ్ కు వెళ్తే, అనన్య టాలీవుడ్ లో అడుగుపెట్టింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో మైక్ టైసన్, రమ్యకృష్ణ, రోనీత్ రాయ్ కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాలతో వచ్చిన ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ అందరినీ డిజప్పాయింట్ చేసింది. అనన్యకు మళ్ళీ తెలుగులో ఆఫర్స్ లేకుండా చేసింది. అయితే తన కుమార్తె అసౌకర్యంగానే ఈ మూవీ చేయడానికి ఓకే చెప్పిందని ఆమె తండ్రి షాకింగ్ కామెంట్స్ చేసారు.

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో వచ్చిన సినిమా 'లైగర్'. బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే ఈ మూవీతోనే టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. 2022లో రిలీజైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా మారింది. సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరి కెరీర్ లో భారీ పరాజయంగా మిగిలిపోయింది. అయితే ఈ సినిమాపై బాలీవుడ్ సీనియర్ నటుడు చంకీ పాండే కీలక వ్యాఖ్యలు చేశారు. అనన్యకు ఈ చిత్రంలో నటించడం ఇష్టం లేదని, అసౌకర్యంగానే ఒప్పుకుందని తెలిపారు.

చంకీ పాండే కూతురే అనన్య పాండే అనే సంగతి తెలిసిందే. హిందీ సినిమాల్లో హీరోయిన్ గా తెరంగేట్రం చేసిన ఈ బ్యూటీ.. 'లైగర్'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. తాజాగా ఈ చిత్రం గురించి చంకీ పాండే మాట్లాడుతూ.. "అనన్యకు ఈ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు అసౌకర్యంగా ఫీలైంది. ఆ పాత్రకు తాను సెట్ కానని, చిన్న పిల్లలా కనిపిస్తానని భావించింది. కన్ఫ్యూజన్ లో ఉండిపోయింది. నా దగ్గరకు వచ్చి 'పాపా.. ఈ పాత్ర చేయడానికి నేను చాలా చిన్నదాన్ని' అని చెప్పింది. కానీ ఈ సినిమా చేయమని నేను చెప్పాను. ఇది పెద్ద కమర్షియల్ సినిమా అని, సక్సెస్ అయితే మంచి పేరొస్తుందని ఒప్పించాను" అని తెలిపారు.

'లైగర్' సినిమా రిలీజయ్యాక వచ్చిన రివ్యూలు చూసి తన కుమార్తె చెప్పింది నిజమేనని అనిపించిందని.. నిజంగానే ఆ పాత్రకు అనన్య చాలా యంగ్‌గా ఉందనే ఫీలింగ్ వచ్చిందని చంకీ పాండే అన్నారు. ఆ తర్వాత ఫలానా సినిమా చేయమని ఎప్పుడూ ఒత్తిడి చేయలేదని.. ఇప్పుడు స్క్రిప్ట్ విషయంలో పూర్తి నిర్ణయం తనదేనని చెప్పారు. ప్రజంట్ తనకు నచ్చిన సినిమాలు సెలెక్ట్ చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతోందని చంకీ పాండే చెప్పుకొచ్చారు. గతంలో అనన్య సైతం 'లైగర్' గురించి మాట్లాడుతూ.. కరణ్ జోహార్, తన తల్లిదండ్రులు చెప్పడం వల్లనే ఈ సినిమా చేసానని చెప్పింది. 'లైగర్' చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించారు. పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, కరణ్ జోహార్ దీనికి నిర్మాతలు. పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ సినిమా ఏ దశలోనూ ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. ఇందులో నత్తితో మాట్లాడే మిక్సెడ్ మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ గా విజయ్ దేవరకొండ కనిపించారు. ప్రపంచ ప్రఖ్యాత బాక్సర్ మైక్ టైసన్ కూడా తీసుకొచ్చారు. కానీ కథలో విషయం లేకపోవడం, టేకింగ్ లో కొత్తదనం లేకపోవంతో బాక్సాఫీస్ దగ్గర తేడా కొట్టింది. సినిమా అట్టర్ ఫ్లాప్ అవ్వడంతో అనన్య పాండేకి తెలుగులో మళ్ళీ అవకాశాలు రాలేదు.

# భార్య నటించిన బోల్డ్ వెబ్ సిరీస్ నచ్చిందంటున్న నాగచైతన్య



యువసామ్రాట్ నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన 'తండేల్' సినిమా ఫిబ్రవరి 7వ తేదీన థియటర్లలో విడుదల కానుంది. చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మించారు. అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పించారు. ఈ సినిమాపై అభిమానుల్లో, ట్రేడ్ లో మంచి అంచనాలున్నాయి. శోభితను పెళ్లి చేసుకున్న తర్వాత తన నుంచి వస్తోన్న సినిమా కావడంతో చైతూ ప్రత్యేకంగా భావిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన భార్య గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.

అక్కినేని నాగచైతన్య నటించిన 'తండేల్' సినిమా మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రానికి మంచి బజ్ క్రియేట్ అయింది. కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందని చైతూ చాలా ధీమాగా ఉన్నారు. ఇక ప్రమోషన్స్ లో భాగంగా వరుసగా ఇంటర్వ్యూ ఇస్తున్న యువసామ్రాట్.. ఎక్కడికి వెళ్లినా తన సతీమణి శోభితా దూళిపాళ్ల గురించి మాట్లాడుతూ వస్తున్నారు. తన వైవాహిక జీవితానికి సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. శోభిత నటించిన వాటిల్లో తన ఫేవరేట్ సినిమాలను చైతన్య తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు.

శోభిత నటించిన 'మేడ్ ఇన్ హెవెన్' వెబ్ సిరీస్.. 'మేజర్' సినిమాలు అంటే తనకు ఎంతో ఇష్టమని నాగచైతన్య తెలిపారు. వాటిల్లో తన భార్య చాలా బాగా యాక్ట్ చేసిందని పేర్కొన్నారు. మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జీవితం ఆధారంగా అదవి శేష్ హీరోగా తెరకెక్కిన 'మేజర్' మూవీలో శోభిత కీలక పాత్ర పోషించింది. రియల్ లైఫ్ పాత్ర స్ఫూర్తితో రాసుకున్న ప్రమోద రెడ్డి అనే క్యారక్టర్ లో మంచి పెర్ఫార్మన్స్ చూపించింది. ఇందులో ఆమె నటనకు ప్రశంసలు దక్కాయి. హీరో మహేష్ బాబు సొంత ప్రొడక్షన్ లో రూపొందిన ఈ చిత్రం.. 2022లో విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్టయింది. అలానే 2019లో శోభితా దూళిపాళ్ల నటించిన 'మేడ్ ఇన్ హెవెన్' సిరీస్ మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. దీంట్లో బాలీవుడ్ యాక్టర్ జిమ్ సరభ్ తో కలిసి కొన్ని బోల్డ్ సన్నివేశాల్లోనూ నటించింది. నాగచైతన్యను వివాహం చేసుకున్న తర్వాత యాంటీ ఫ్యాన్స్ ఎక్కువగా ఈ వీడియో క్లిప్పింగ్స్ నే సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేసారు. అయితే అలాంటి వెబ్ సిరీస్ తనకు బాగా నచ్చిందని, అందులో శోభిత యాక్టింగ్ బాగుందని చైతూ చెబుతున్నారు. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. లాస్ట్ ఇయర్ వచ్చిన సీజన్-2 కు కూడా ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. సమంతతో విడిపోయిన తర్వాత కొన్నాళ్ళు ఒంటరి జీవితాన్ని గడిపిన నాగచైతన్య.. ఆ తర్వాత శోభితతో ఫ్రెండ్ షిప్ చేసారు. ఇద్దరి మధ్య స్నేహం కాస్తా ప్రేమగా మారడంతో, గతేడాది డిసెంబర్ నెలలో పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. ఇప్పటికే వీరిద్దరూ తమ లవ్ స్టోరీ గురించి పలు సందర్భాల్లో మాట్లాడారు. ఇక చైతూ 'తండేల్' ప్రమోషన్స్ లో తన అర్ధాంగిపై ఇష్టాన్ని బయటపెడుతూ వస్తున్నారు. శోభితను ప్రేమగా బుజ్జితల్లి అని పిలుస్తానని ప్రీరిలీజ్ ఈవెంట్ లో చెప్పారు.



నాగ చైతన్య-సాయి పల్లవి జంటగా నటించిన తండేల్ చిత్రం రేపు (ఫిబ్రవరి 7) రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే సినిమా ప్రమోషన్స్ గట్టిగానే చేసింది మూవీ టీమ్. ఓ మంచి లవ్ స్టోరీ అంటూ బజ్ కూడా బాగానే ఉంది. ఇక ఈ సినిమా విజయంపై టీమ్ అయితే చాలా నమ్మకంగా ఉంది. దేవిశ్రీ ప్రసాద్, డైరెక్టర్ చందు మొండేటి అయితే రిలీజ్‌కి ముందే సంబరాలు మొదలుపెట్టేశారు.

అక్కినేని నాగ చైతన్య కెరీర్‌లోనే భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందింది తండేల్. చందు మొండేటి తెరకెక్కించిన ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించింది. దేశభక్తితో పాటు ఓ మంచి లవ్ స్టోరీగా తండేల్ తీసినట్లు మూవీ టీమ్ చెబుతుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్, పాటలకి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా బుజ్జితల్లి, హైలెస్సో హెలస్సా పాటలు అయితే రిపీట్ మోడ్‌లో మోగుతున్నాయి.



## దేవిశ్రీ ప్రసాద్ డ్యాన్స్

ఇలాంటి వేళ రిలీజ్‌కి ముందే సంబరాలు మొదలుపెట్టేసింది మూవీ టీమ్. తాజాగా మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్, డైరెక్టర్ చందు మొండేటి మిక్సింగ్ థియేటర్లో స్టెప్పులేస్తున్న వీడియో బయటికొచ్చింది. "వస్తున్నాం దుల్లగొడుతున్నాం".. అంటూ తాజాగా గీతా ఆర్ట్స్ ఓ వీడియో పోస్ట్ చేసింది. ఇందులో హైలెస్సో హెలస్సా పాట చూసి సడెన్‌గా దేవిశ్రీ స్టెప్పులు వేయడం మొదలుపెట్టారు. ఇక దేవితో కలిసి చందు మొండేటి కూడా డ్యాన్స్ ఇరగదీశారు. స్క్రీన్ మీద సాయి పల్లవి చేసిన డ్యాన్స్‌ని చూసి అలానే డీఎస్పీ స్టెప్పులు వేయడం క్యూట్‌గా ఉంది. ఈ వీడియో చూసి ఫ్యాన్స్ తెగ కామెంట్లు పెడుతున్నారు. సినిమా సూపర్ హిట్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తీసిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కి దొరికిపోయిన భారత జాలర్ల కథే తండేల్. ఇందులో ఓ మంచి లవ్ స్టోరీని కలిపారు. ఈ సినిమాలో తండేల్ రాజు పాత్రలో నాగ చైతన్య నటిస్తు న్నారు. సత్య (బుజ్జితల్లి)గా సాయి పల్లవి కనిపించబోతున్నారు. ఇప్పటికే వీరి కాంబోలో వచ్చిన లవ్ స్టోరీ చిత్రం సూపర్ హిట్ అయింది. ఇప్పుడు మళ్లీ అదే కాంబోలో బ్లాక్ బస్టర్ కొడుతున్నామంటూ అక్కినేని ఫ్యాన్స్ అంటున్నారు. సాయి పల్లవి రీసెంట్‌గా అమరన్ చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకుంది. ఈ సినిమాలో ఆమె నటనకి మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ మరో స్ట్రాంగ్ క్యారెక్టర్‌తో సాయి పల్లవి ఆడియన్స్‌ని పలకరిస్తుంది. ఇక నాగ చైతన్యకి కూడా సరైన హిట్ పడి చాలా కాలం అయిపోయింది. ఈ సినిమాతో ఆ హిట్టు దక్కుతుందని చైతూ ఆశగా ఉన్నారు.

# ఇంత దారుణం ఏంటో మోనాలిసా...

ప్రయాగ్‌రాజ్‌లో పూసల దండలు అమ్ముకునే మోనాలిసాను సోషల్ మీడియా ప్రపంచానికి పరిచయం చేసింది. ఆమె అందానికి జనాలు ఫిదా అవ్వడంతో.. ఇప్పుడు ఏకంగా బాలీవుడ్‌లో సినిమా చేసే అవకాశం ఆమెకు లభించింది. అయితే మోనాలిసాకు సంబంధించిన రోజుకో ఫేక్ పోస్టు బయటకు వస్తోంది. 16 ఏళ్ల మోనాలిసా 60 ఏళ్లకు దగ్గరున్న సల్మాన్ ఖాన్‌ను పెళ్లాడినట్లు సోషల్ మీడియాలో ఓ పోస్టు కనిపించింది. ఇది ఏఐ ద్వారా క్రియేట్ చేసిందని సజగ్ తేల్చింది.

మహా కుంభ మేళాలో పూసల దండలు అమ్ముతూ వెలుగులోకి వచ్చిన మోనాలిసా ఇప్పుడు సెలబ్రిటీగా మారిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియా ద్వారా అందరికీ తెలిసిన ఆమె.. త్వరలోనే సినిమాల్లో నటించనుంది. మోనాలిసాకు సంబంధించి నిత్యం వార్తలు బయటకు వస్తూనే ఉన్నాయి. అయితే ఇదే సమయంలో కొన్ని ఫేక్ పోస్టులు కూడా సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. మోనాలిసా న్యూ లుక్ అంటూ ఈ మధ్యే ఓ పోస్టు వైరల్ కాగా.. తాజాగా మరో పోస్టు వైరల్ అవుతోంది. అదేంటో చూద్దాం..



'సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకున్నాడు - పాట్నాలో' అని అర్థం వచ్చే హిందీ క్యాప్షన్‌తో సల్మాన్ ఖాన్, మోనాలిసా వధూవరుల వస్త్రధారణలో ఉన్న ఫొటోను నేహా ఖాన్ రియాక్షన్ అనే ఫేస్‌బుక్ పేజీలో ఫిబ్రవరి 4న పోస్టు చేశారు. ఈ ఫొటోను 1.8 వేల మంది లైక్ చేయగా.. 134 కామెంట్లు వచ్చాయి. వైరల్ అవుతోన్న ఈ ఫొటో నిజమేనా అని తేల్చడం కోసం



సజగ్ టీమ్ గూగుల్‌లో మోనాలిసా అని సెర్చ్ చేయగా.. ఆమె పెళ్లికి సంబంధించి ఎలాంటి కథనాలు కనిపించలేదు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన మోనాలిసా భోంస్లే వయసు 16 సంవత్సరాలేనని మీడియా కథనాల్లో కనిపించింది. ఇండియాలో అమ్మాయిల పెళ్లి వయసు 21 ఏళ్లు కావడంతో.. 16 ఏళ్ల మోనాలిసా అప్పుడే పెళ్లి చేసుకుంటుందని అనుకోలేం. అంతే కాకుండా సల్మాన్ ఖాన్ వయసు కూడా 59 ఏళ్లు. దీంతో మోనాలిసాకు సంబంధించి అనేక ఫేక్ ఫొటోలు, ఏఐతో రూపొందించిన ఫోటోలు ఇటీవలి కాలంలో బయటకు రావడంతో సజగ్ ఇది కూడా ఫేక్ అయ్యి ఉంటుందని భావించింది. హైవ్ మోడరేషన్ టూల్ ద్వారా ఇది ఏఐతో రూపొందించిన ఇమేజ్ అవునో కాదో అని పరీక్షించగా.. 99.9 శాతం ఇది ఏఐ సాయంతో రూపొందించిన ఫొటో లేదా డీప్ ఫేక్ ఫొటో అని తేలింది.

ఫేక్ ఇమేజ్ డిటెక్టర్ అనే టూల్ సైతం ఇది కంప్యూటర్ జనరేటెడ్ లేదా మాడిఫైడ్ ఇమేజ్ అని అంచనా వేసింది. దీంతో వైరల్ అవుతోన్న సల్మాన్-మోనాలిసా పెళ్లి ఫొటో ఫేక్ అని సజగ్ టీమ్ నిర్ధారించింది.

ఫేస్ బుక్ పేజీలో పోస్టు చేసిన సల్మాన్ పెళ్లి ఫొటో ఫేక్. ఏఐ ద్వారా రూపొందించిన ఫొటోను ఇలా సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకుంటే అది అతి పెద్ద అవుతుంది. కానీ మీడియాలో ఎక్కడా దీనికి సంబంధించిన కథనాలు కనిపించలేదు. దీంతో ఇది ఫేక్ పోస్టు అని సజగ్ టీమ్ తేల్చింది.



# ముఖం మీదే తలుపేసిన జాన్వీ..

బాలీవుడ్‌లో కపూర్ ఫ్యామిలీ ఎంత పెద్దదో అందరికీ తెలిసిందే. తరాలు గడుస్తున్నా ఆ ఫ్యామిలీ ప్రభావం బాలీవుడ్‌పై నడుస్తూనే ఉంది. ఆ కపూర్ ఫ్యామిలీలో ఒకరే అర్జున్ కపూర్. బాలీవుడ్ స్టార్ నిర్మాత బోనీ కపూర్ కుమారుడే అర్జున్. ఇప్పటివరకూ ఎన్నో సినిమాల్లో హీరోగా నటించాడు అర్జున్. కానీ సరైన హిట్ మాత్రం పడలేదు. దీంతో అర్జున్‌పై సోషల్ మీడియాలో ట్రోల్స్‌కి కొదవ లేదు. తాజాగా అర్జున్‌కి సంబంధించిన ఓ వీడియో వైరల్ అవుతోంది. జాన్వీ కపూర్‌కి చెల్లెలితో పాటు ఓ అన్నయ్య కూడా ఉన్నాడన్న సంగతి చాలా తక్కువ మందికి తెలుసు. అతని పేరే అర్జున్ కపూర్. అయితే డైరెక్ట్‌గా అన్నయ్య కాదు.. స్టెప్ బ్రదర్ అన్నమాట. అంటే జాన్వీ తండ్రి బోనీ కపూర్ మొదటి భార్య సంతానం అర్జున్ కపూర్. పేరుకి సవతి తల్లి కూతుళ్లు అయినా కూడా జాన్వీ, ఖుషీ ఇద్దరినీ చాలా ప్రేమగా చూసుకుంటాడు అర్జున్. రక్షా బంధన్ నుంచి ఏ పండగ వచ్చినా సరే వీళ్లతో కలిసే జరుపుకుంటాడు.

అయితే ఫ్యామిలీ లైఫ్ పక్కన పెడితే కెరీర్ పరంగా మాత్రం అర్జున్‌కి చాలా బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఎంతలా అంటే ఏ సినిమా చేసినా హిట్టు మాట పక్కన పెడితే భారీ డిజాస్టర్లు అవుతున్నాయి. మొన్నా మధ్య అయితే అర్జున్ కపూర్ నటించిన 'ది లేడీ కిల్లర్' చిత్రం కలెక్షన్ల పరంగా ఇండియన్ సినిమా చరిత్రలోనే ది వరస్ట్ మూవీగా రికార్డు సృష్టించింది. కనీసం రూ.70 వేల కలెక్షన్లు కూడా ఈ సినిమా రాబట్టలేకపోయింది. దీంతో అర్జున్‌పై సోషల్ మీడియాలో తెగ ట్రోల్స్ వస్తుంటాయి. అయినా కూడా తన పని తాను చేసుకుంటూ విమర్శలని కూడా గౌరవంగా తీసుకుంటాడు అర్జున్.

ఇక తాజాగా అర్జున్‌కి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో జాన్వీ కపూర్ తన బాయ్ ఫ్రెండ్ శిఖర్ పహాడియాతో కలిసి ఇంట్లోకి వెళ్లింది. అయితే డోర్ దగ్గర అర్జున్ కపూర్ ఉన్నా వాళ్లిద్దరూ పట్టించుకోకుండా లోపలికి వెళ్లిపోయారు. ఆ వెంటనే డోర్ క్లోజ్ అయింది. ఆ సమయంలో అర్జున్ ఫొటోలకి పోజులిస్తున్నాడు. ఆ వెంటనే వెనక్కి తిరిగి చూసేసరికి డోర్ క్లోజ్ అయి ఉంది. దీంతో కాలింగ్ బెల్ కొట్టి డోర్ ఓపెన్ అయ్యాక అర్జున్ లోపలికి వెళ్లాడు. సింపుల్‌గా వీడియో ఉన్నది ఇదే. అయితే ఈ వీడియోని షేర్ చేస్తూ కొంతమంది నెటిజన్లు అర్జున్‌ని ట్రోల్ చేస్తున్నారు. ఆడియన్స్ మాత్రమే కాదు ఇంట్లో వాళ్లు కూడా అర్జున్‌ని పట్టించుకోవడం లేదు అంటూ కామెంట్లు చేస్తున్నారు. కానీ కొంతమంది మాత్రం అర్జున్‌కి సపోర్ట్ చేస్తూ మాట్లాడుతున్నారు. ఆ వీడియోలో జాన్వీ డోర్ క్లోజ్ చేయలేదని అది ఆటోమేటిక్ డోర్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక వీడియో విషయానికొస్తే ఇది గతేడాది నవంబర్‌లో జరిగిన ఘటనగా తెలుస్తోంది. ఈ పాత వీడియోని ఇప్పుడు మళ్లీ సోషల్ మీడియాలో షేర్ చేసి మరీ అర్జున్‌ని ట్రోల్ చేస్తున్నారు. ఇక అర్జున్.. బాలీవుడ్ ఐటెం బాంబ్ మలైకా అరోరాతో మొన్నటివరకూ రిలేషన్‌లో ఉన్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,